జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 17, సెప్టెంబర్ 2024



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 17, సెప్టెంబర్ 2024|| ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## సజ్జల మెడకు
# జిత్వానీ ఉచ్చు?

- నోరు విప్పుతున్న పోలీసులు
- ఆయన ఆదేశాల మేరకే చేశామని ఒప్పుకోలు?
- జిందాల్ వచ్చినప్పటి నుంచి ఆ పోలీసుల కాల్‌లిస్టుపై నిఘా
- సజ్జల, ముగ్గురు ఐపిఎస్‌ల కాల్‌డేటా పరిశీలన
- అప్రూవర్‌గా మారనున్న ఓ ఐపిఎస్
- సజ్జలపైనా కేసు తప్పదా?
- అవునంటున్న పోలీసు వర్గాలు

(మార్తి సుబ్రహ్మణ్యం)



ముంబయి నటి కాదంబరి జిత్వానీని ముంబయి నుంచి చెరబట్టి.. విజయవాడకు తెచ్చి ఆమెను అక్రమంగా అరెస్టు చేసిన ముగ్గురు ఐపిఎస్‌లపై సస్పెన్షన్ వేటు పడిన వైనం, పోలీసువర్గాల్లో సంచలనం సంచలనం సృష్టించింది. కాగా ఈ వ్యవహారంలో కీలకపాత్ర పోషించారని ప్రచారం జరుగుతోందన్న, నాటి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మెడకు, జిత్వానీ ఉచ్చు బిగిసుకోవటం ఖాయమన్న ఆసక్తికరమైన చర్చకు పోలీసు, కూటమి వర్గాల్లో తెరలేచింది.

ఈ కేసును విచారిస్తున్న అధికారులకు.. ముంబయికి ఎవరి ఆదేశాలతో, ఎవరెవరు వెళ్లారు? ఆమె తండ్రిని కారులో ఎవరు తీసుకువచ్చారు? ఇబ్రహీంపట్నంలో రోడ్డు పక్కన ఉన్న లాడ్జిలో, ఆమెను ఎవరెవరు ఇంటరాగేట్ చేశారు? వీటీపీఎస్ గెస్‌హౌస్‌లో ఏ అధికారులు ఆమెను బంధించి చిత్రహింలు పెట్టారన్న విషయాలను.. ఆ కేసులో పాలుపంచుకున్న అధికారులు పూసగుచ్చినట్లు వెల్లడిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రధానంగా పోలీసుశాఖలో ఇంకా భవిష్యత్తు ఉన్న ఒక ఐపిఎస్ అధికారి, అప్రూవర్‌గా మారుతున్నట్లు సమాచారం.

జిత్వానీని తెచ్చేందుకు స్వయంగా ముంబయికి వెళ్లిన ఆయన, తాను ఎవరి ఆదేశాలతో అక్కడికి వెళ్లింది? ఆ సందర్భంలో తనతో ఎవరెవరు ఫోనులో మాట్లాడిన అంశాలను, ఉన్నతాధికారులకు పూసగుచ్చినట్లు చెప్పినట్లు తెలుస్తోంది. ఇందులో తన పాత్రేమీలేదని, అంతా మిగతా.. 2లో

### జిత్వానీ కేసులో సజ్జలను అరెస్టు చేయాల్సిందే

- ముగ్గురు ఐపిఎస్‌ల భార్యలు జత్వానికి అండగా నిలవాలి
- మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ డిమాండ్

6లో

### సునీల్‌ను సస్పెండ్ చేసి అరెస్టు చేయాల్సిందే




- సొంత సంస్థ ముసుగులో పాలకపార్టీలను ప్రలోభపెట్టే సునీల్
- సునీల్ ఈ సర్కారుపైనా అదే డ్రామా ప్లే చేస్తున్నారేమో?
- కానీ మా సీఎం అంత అమాయకులు కాదు
- ఓ విజయపాల్‌ను పట్టుకోలేకపోవడం పోలీసుల బాధ్యతారాహిత్యం
- ఇదంతా దొంగ పోలీస్ ఆట మాదిరిగా ఉంది
- సీతారామాంజనేయులు సస్పెన్షన్‌తో సంతృప్తి చెందా
- ఒకేసారి ముగ్గురు ఐపీఎస్‌లను సస్పెండ్ చేయడం చారిత్రాత్మక నిర్ణయం
- జత్వాని ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఆధారాలు సేకరించి సస్పెండ్
- డీజీ, ఐజి స్థాయి పోలీసు అధికారులతో పాటు, ఎస్పీ నుంచి డీఐజీగా ప్రమోషన్ పొందనున్న అధికారి గున్ని కూడా సస్పెండ్
- త్వరలోనే వీరిని అరెస్ట్ చేసే ఛాన్స్... వీళ్లకు తప్పకుండా శిక్ష పడుతుంది
- ఆకృత్యాలను అడ్డుకోవలసిన పోలీసు అధికారులే అకృత్యాలను చేయడం ఈ ప్రభుత్వం సహించదు
- ముఖ్యమంత్రి చంద్రబాబు మాటల వ్యక్తి కాదని, చేతల వ్యక్తని మరోసారి రుజువయింది
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు

3లో

### నాకు రిక్తహస్తమే మిగిలింది

4లో



- గ్రీన్ ఎనర్జీ విప్లవానికి భారతదేశం నాయకత్వం వహించాలి
- 2030 నాటికి ఏపీలో 72.60 GW పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి లక్ష్యం
- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ICE) పాలసీ-2024ను తీసుకువస్తున్నా
- గ్రీన్ ఎనర్జీ విప్లవం రాబోతోంది
- గ్రీన్ ఎనర్జీ గేమ్ ఛేంజర్ అవుతుంది
- గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్-2024లో పాల్గొన్న సిఎం చంద్రబాబు నాయుడు
- మూడు రోజుల పాటు జరిగే సదస్సును ప్రారంభిం చిన ప్రధాని నరేంద్ర మోదీ
- రెన్యువబుల్ ఎనర్జీ సెక్టార్‌పై రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలపై సమ్మిట్‌లో సిఎం చంద్రబాబు ప్రజెంటేషన్

# క్లీన్ ఎనర్జీ కోసం
## గ్లోబల్ యూనివర్శిటీ ఏర్పాటు

**గాంధీనగర్,మహానాడు:** గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 4వ గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ సెక్టార్ పై రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు, పెట్టుబడులకు ఆహ్వానంపై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకువచ్చే నూతన విధానాల గురించి పారిశ్రామిక వేత్తలకు వివరించారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు.

ఈ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.... "2030 నాటికి 72.60 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉంది. అదే సంవత్సరం నాటికి మన దేశం 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సాధిస్తుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడం వల్ల ఉద్యోగ, ఉపాధి కల్పన, తక్కువ ధరకే విద్యుత్ అందుబాటులోకి రావడం, పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుంది.

సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ అండ్ గ్రీన్ హైడ్రోజన్‌లో రాష్ట్రం విస్తారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్‌తో పాటు పన్ను మినహాయింపులు, రాయితీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సులభమైన నిబంధనలతో ఏపీ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంది. ఈ అనుకూల వాతావరణాన్ని ప్రపంచస్థాయి పెట్టుబడి దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

"పునరుత్పాదక ఇంధనంలో ప్రపంచ అత్యుత్తమ పద్ధతులను అవలంబించడం, ఆర్ అండ్ డి, సాంకేతికతను వినియోగించుకోవడం, నాలెడ్జ్‌ను మిగతా.. 2లో

### వికటించిన ఇడ్లీ పోటీ

- గొంతులో ఇడ్లీ ఇరుక్కుపోయి 50ఏళ్ల వ్యక్తి మృతి



**పాలక్కాడ్,మహానాడు:** కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో షాకింగ్ ఘటన జరిగింది. ఓనం పండుగ సందర్భంగా కంజికోడులో ఇడ్లీ పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇడ్లీ గొంతులో ఇరుక్కుపోయి ఓ పార్టిసిపెంట్ మృతి చెందాడు. ఈ పోటీలో ఒక్కసారిగా సురేష్ ఇడ్లీలు ఎక్కువగా తినడంతో గొంతులో ఇరుక్కుపోవడంతో ఊపిరాడక ఇబ్బందిపడ్డాడు. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.



03 అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ




03 పవన్‌కు వంద మార్కులు



09 అమరావతి సేఫ్!






### రాజీవ్ లేకపోతే కేటీఆర్ గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునే వాడు

- లేకపోతే సిద్దిపేటలో చాయ్ అమ్ముకునే వాడు
- అధికారం పోయినా మదం దిగలేదు
- రాజీవ్ విగ్రహం సాక్షిగా చెబుతున్నా.. మీ ఫామ్ హౌస్‌లలో జిల్లెళ్ళు మొలవాల్సిందే
- ఎవడ్రా తొలగించేది... ఎవడొస్తాడో చూస్తా..
- సన్నాసులకు మహిళల ఆత్మ గౌరవం గురించి ఎలా తెలుస్తుంది?
- డిసెంబర్ 9లోగా తెలంగాణ తల్లి విగ్రహం
- ఈ మిడతల దండును తెలంగాణ పొలిమేరలకు తరమాలి.
- సెక్రటేరియట్ ఎదుట మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో



10లో

### కార్పొరేషన్ పదవుల పంపిణీ షురు

కృష్ణయ్యతో ప్రారంభం
పార్టీ ఆఫీసు నేతలకు నోచాన్స్?

### మరోసారి పేదల వ్యతిరేకి అని నిరూపించుకున్నారు



- గవర్నమెంట్ స్కూలు పిల్లల విషయంలో వివక్ష ఎందుకు?
- ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యంచేసే తప్పుడు పనులు మానుకోండి
- ఎక్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్

10లో

### రాజీవ్ గాంధీ విగ్రహం సెక్రటేరియట్ ముందు ఎలా పెడతారు?

- మీ పోలీస్ పటేల్ అహంకారానికి నిదర్శనమా ?
- ఓ వైపు డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్, ఆ పక్కన దూక్సిచిలా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, ఎదురుగా అమరజ్యోతి
- ఇప్పుడు మధ్యలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడం ద్వారా తెలంగాణ ఆత్మలింక్‌ను రేవంత్ రెడ్డి కట్ చేశారు
- తెలంగాణ భవన్‌లో సోమవారం నాడు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు సోమ భరత్ కుమార్, రాకేష్ కుమార్



**హైదరాబాద్,మహానాడు:** తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక లైన డా.బి.ఆర్ అంబెడ్కర్ తెలంగాణ సెక్రటేరియట్ మరియు తెలంగాణ అమరుల స్ఫూర్తికి ప్రతీకలైన అమరుల జ్యోతి కట్టడాల మధ్యలో తెలంగాణ కు సంబందమే లేని ఒక పార్టీకి చెందిన వ్యక్తి రాజీవ్ గాంధీ గారి విగ్రహం పెట్టడం చాలా శోచనీయం.బాధాకరం. సిగ్గుమాలిన చర్య.

తెలంగాణ తల్లి ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం అంటే... తెలంగాణ తల్లిని అవమానించైనా సరే, ఢిల్లీ బాస్‌లు సోనియాగాంధీ మెప్పు పొందాలనే ఆతృత రేవంత్ రెడ్డిది. తెలంగాణ మేధావులు,కవులు, కళాకారులు వద్దన్నా వినకుండా కేవలం తన ఢిల్లీ బాసులను ప్రసన్నం మిగతా.. 10లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 17, సెప్టెంబర్ 2024



# రాజీవ్ లేకపోతే కేటీఆర్ గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునే వాడు

హైదరాబాద్,మహానాడు:
ఇది రాజకీయ వేదిక కాదు.ఇక్కడ రాజకీయాలు ప్రస్తావించడం నాకు ఇష్టం లేదు. కానీ కొంతమంది చిల్లరమల్లరగా మాట్లాడే వారికి, ఈ వేదికగా నేను కొన్ని విషయాలు గుర్తు చేయదలచుకున్నా. అడ్డగోలుగా వేలకోట్లు కూడబెట్టుకున్న వాళ్లకు త్యాగం అంటే ఏమిటో గుర్తు చేయదలచుకున్నా.

దేశ స్వాతంత్ర్యం కోసం జైల్లో మగ్గిన చరిత్ర పండిట్ జవహర్ లాల్ నెహ్రూది. దేశ స్వాతంత్ర్యం కోసం సర్వం కోల్పోయిన



కుటుంబం నెహ్రూ కుటుంబం.563 సంస్థానాలను దేశంలో విలీనం చేయించి దేశ సమగ్రతను కాపాడిన ఘనత నెహ్రూది. మతకల్లోలాలతో దేశంలో రక్తం ఏరులై పారుతుంటే దార్శకని కతను ప్రదర్శించి శాంతిని నెలకొల్పింది నెహ్రూ కాదా?.

ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌ను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని దేశ భవిష్యత్ కు పునాదులు వేసిన ఘనత నెహ్రూది.నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు నెహ్రూ మనకు అందించిన సంపద. కొంతమంది సన్నాసులు వారసత్వ రాజకీయల గురించి మాట్లాడుతున్నారు. నెహ్రూ బ్రతికి ఉండగా ఇందిరా గాంధీ ఏ పదవి తీసుకోలేదు. ఇప్పటికీ ఇందిరమ్మను పేదలు దేవతలా పూజిస్తున్నారు.బ్యాంకుల జాతీయకరణ చేసి పేదల అభివృద్ధికి కృషి చేశారు.రాజభరణాలు రద్దు చేసి ఘనత ఇందిరాగాంధీ గారిది.దళిత,గిరిజన, బలహీన వర్గాల ఆత్మగౌరవం పెరిగేలా భూములు పంచి పెట్టిన ఘనత ఇందిరమ్మది.

పేదోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి, పేదలకు సొంతింటి కలను నిజాం చేసింది ఇందిరమ్మ కాదా? లంబాడాలను ఎస్టీలలో చేర్చింది ఇందిరమ్మ కాదా? దేశంలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ కాదా? దేశం కోసం చివరి రక్తపు బొట్టు వరకు కృషి చేసిన త్యాగశీలి ఇందిరమ్మ.

దేశానికి నాయకత్వ సమస్య వచ్చినపుడు దేశ ప్రజల కోసం ప్రధానిగా రాజీవ్ గాంధీ బాధ్యతలు చేపట్టారు.దేశ భవిత యువత చేతుల్లో ఉండాలని, 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ కాదా? రాజ్యాంగాన్ని సవరించి గ్రామ పంచాయతీ లకు నిధులు చేరేలా సంస్కరణలు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీది కాదా? స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ కాదా? ఆడబిడ్డలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించింది రాజీవ్ కాదా?

ఐదేళ్లపాటు మహిళలకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వని సన్నాసులకు, మహిళల ఆత్మ గౌరవం గురించి ఎలా తెలుస్తుంది.? దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ. రాజీవ్ గాంధీ దేశానికి కంప్యూటర్ పరిచయం చేసి ఉండకపోతే... కేటీఆర్ గుంటూరులో ఇడ్లీ,వడ అమ్ముకునే వాడు. లేకపోతే సిద్దిపేటలో చాయ్ అమ్ముకునే వాడు.. రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను పరిచయం చేయడం వల్లే కేటీఆర్ ఈ స్థాయికి చేరారు.వాళ్లకు అధికారం పోయినా మదం దిగలేదు.

రాజీవ్ గాంధీ మరణించినా సోనియమ్మ ఏ పదవీ తీసుకోలేదు.2004 నుంచి 2014 వరకు సోనియా, రాహుల్ ఏ పదవీ తీసుకోలేదు.ప్రాణ త్యాగం అంటే ఇందిరా, రాజీవ్ లది.పదవీ త్యాగం అంటే సోనియా, రాహుల్ గాంధీలది. తెలంగాణ బిడ్డ పీవీని దేశ ప్రధానిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది.

దుర్మార్గుల్లా పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుని, పదవులు పంచుకున్న వాళ్లా కుటుంబ పాలన గురించి మాట్లాడేది? గడీలలో గడ్డి మొలవాల్సిందేనని ఆనాడు చాకలి ఐలమ్మ చెప్పింది. ఐలమ్మ స్ఫూర్తితో రాజీవ్ విగ్రహం సాక్షిగా చెబుతున్నా.. మీ ఫామ్ హౌస్ లలో జిల్లేళ్ళు మొలవాల్సిందే.. అప్పటి వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరు.

వెయ్యి ఎకరాల్లో ఫామ్ హౌస్, ప్రగతి భవన్ కట్టు కున్న మీకు ,తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి పదేళ్లు సరిపోలేదా? మేం రాజీవ్ విగ్రహం పెడతామనాగానే, వీళ్లకు తెలంగాణ తల్లి విగ్రహం గుర్తొచ్చిందట. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన రాజీవ్ గాంధీ విగ్రహం ఇక్కడ పెట్టడం సముచితం కాదా అని తెలంగాణ ప్రజలను అడుగుతున్నా. రాజీవ్ గాంధీ విగ్రహం తొలగిస్తామని కొందరు సన్నాసులు మాట్లాడుతున్నారు.

ఎవడ్రా తొలగించేది... ఎవడొస్తాడో చూస్తా.. పదేళ్లు మీకు సోయి లేదు కాబట్టే... మేం సచివాలయంలో తెలంగాణ విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణ పరిపాలనకు గుండెకాయ సచివాలయంలో, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి చూపిస్తాం. డిసెంబర్ 9లోగా తెలంగాణ తల్లి విగ్రహం అక్కడ ఉంటుందని రాష్ట్ర ప్రజలకు మాట ఇస్తున్నాం.

ఆశ్రయం ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే, చివరి చూపుకు కూడా వెళ్లని దుర్మార్గుడు కేసీఆర్. కానీ మేం IIHTకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం. మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టాం. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించాం.

కేసీఆర్ అధికారం పోయిందన్న అక్కసుతో ఉంది. అందుకే కొంతమంది చిల్లరగాళ్లను మనపైకి ఉసిగొల్పుతున్నారు. కాలకేయ ముఠా మిడతల దండుగా మారి, తెలంగాణను మింగేసేందుకు మళ్లీ ఊళ్లమీదకు రాబోతోంది.

తెలంగాణ ప్రజలారా అప్రమత్తం కండి. ఈ మిడతల దండును తెలంగాణ పొలిమేరలకు తరమాలి.

# సజ్జల మెడకు జిత్వానీ ఉచ్చు?

(మొదటిపేజీ తరువాయి..)

ఆ నలుగురు చెప్పినట్లే చేశానని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే.. సజ్జల పేరు కూడా ప్రస్తావనకు వచ్చినట్లు పోలీసు–కూటమి వర్గాలు చెబుతున్నాయి.

ఈ నేపథ్యంలో పోలీసులు, ఆయనపైనా కేసు నమోదు చేసే అవకాశాలు లేకపోలేదంటున్నారు. నిబంధనలు అనుసరించి, అధికారుల సాక్ష్యం ప్రకారమే ఆయనపై కేసు నమోదుచేసే అవకాశాలు ఎక్కువ ఉంటాయని చెబుతున్నారు. కేసు పెట్టిన తర్వాత ఆయన సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, కేసును మరింత బలంగా బిగిస్తారంటున్నారు.

ఇప్పటికే ఐపిఎస్‌ల ఫోన్‌కాల్‌డేటా విశ్లేషించిన పోలీసు ఉన్నతాధికారులు, సజ్జల నుంచి వారికి ఎన్నిసార్లు ఫోన్లు వెళ్లాయని ధృవీకరించుకున్నట్లు పోలీసువర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా జిందాల్ ఏపీకి వచ్చినప్పటి నుంచి.. ఈ ముగ్గురు ఐపిఎస్‌లు, మరికొందరు కిందిస్థాయి అధికారుల మధ్య, ఈ నెంబర్లతో ఎన్నిసార్లు సంభాషించిన వివరాలు ఈపాటికే పోలీసులు సేకరించారని తెలుస్తోంది. అయితే జిత్వానీ కేసులో తనకెలాంటి సంబంధం లేదని, తనపై దుష్ప్రచారం చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని సజ్జల హెచ్చరించిన విషయం తెలిసిందే.

## తెలంగాణకు రైల్వే పెద్దపీట

- తెలంగాణకు 2 కొత్త వందే భారత్ రైళ్లు
- హాజరైన తెలంగాణ గవర్నర్
- నాగ్‌పూర్ - హైదరాబాద్, దుర్గ్ - విశాఖపట్టణం మధ్య వందే భారత్ రైళ్ల ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,
తెలంగాణకు సంబంధించిన ఐదో వందేభారత్ రైలుకు స్వాగతం పలకడానికి రావడం సంతోషంగా ఉంది. వందే భారత్ రైళ్లలో.. ఢిల్లీ తర్వాత ఎక్కువ రైళ్లు, మన తెలంగాణకే రావడం మనందరికీ గర్వకారణం. ప్రధాని చొరవతో ఇది సాధ్యమైంది. ఇప్పటివరకు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్టణానికి రెండు, తిరుపతి, బెంగళూరుకు ఒక్కో వందేభారత్ రైలు నడుస్తున్నాయి.

నాగ్‌పూర్–సికింద్రాబాద్ మధ్య ఇది తొలి వందేభారత్



ఎక్స్‌ప్రెస్.

తెలంగాణ–మహారాష్ట్ర ప్రజల మధ్య ఎడ్యుకేషన్, బిజినెస్, టూరిజానికి సంబంధాలు చాలా ఉన్నాయి. దీంతో.. ఈ రైలు రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలు మరింత బలోపేతమయ్యేందుకు దోహదపడుతుందని విశ్వసిస్తున్నాను.

ఉత్తర తెలంగాణ ప్రజలకు ఈ రైలు ఎంతో ఉపయోగపడుతుంది.

తెలంగాణకు ఐదవది, మరీ ముఖ్యంగా మన పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రతో అనుసంధానించేలా, వందేభారత్ రైలును కేటాయించిన.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్కి హృదయపూర్వక ధన్యవాదాలు.

మన సికింద్రాబాద్ స్టేషన్ అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయిలో రూపుదిద్దుకుంటోంది. అది పూర్తయ్యాక.. మరిన్ని సానుకూల మార్పులను మీరే చూస్తారు. మోదీ ప్రభుత్వం ఆ దిశగా పని చేస్తుంది.

దీంతోపాటుగా రైల్వేల రక్షణను సునిశ్చితం చేసేందుకు.. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన 'కవచ్'




వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు కృషి చేస్తోంది. ఈ కవచ్ ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ కూడా చేస్తోంది.

సికింద్రాబాద్ స్టేషన్‌ను రూ.715 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. దీంతోపాటుగా.. రూ.429 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్. రూ. 425 కోట్లతో కాచిగూడ రైల్వేస్టేషన్ అభివృద్ధి జరుగుతోంది. రూ. 415 కోట్లతో అత్యాధునిక పద్ధతిలో చర్లపల్లి టర్మినల్ రెడీ అవుతోంది. పనులు దాదాపుగా పూర్తికావొచ్చాయి.

రూ.521 కోట్లతో కాజీపేటలో ప్రతిష్టాత్మకంగా.. రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ (RMU – ఇంజన్లు, వ్యాగన్స్, కోచెస్)ను కేంద్రం ఏర్పాటుచేయనుంది. దీనికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే.

ఏడాదికి 2,400 వ్యాగన్ల తయారీ సామర్థ్యం ఉన్న ఈ కేంద్రం ద్వారా.. 3వేల మందికి ప్రత్యక్షంగా.. మరెంతో మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది.

ఇలా గత పదేళ్లుగా తెలంగాణలో రైల్వేల పురోగతి పనులు వేగంగా సాగుతున్నాయి.

ఇప్పటివరకు 346 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్లు వినియోగంలోకి వచ్చాయి.

ఇందులో పెద్దపల్లి–నిజామాబాద్‌బీ జగ్గయ్యపేట–విష్ణుపురంబీ భద్రాచలం–సత్తుపల్లిబీ దేవరకద్ర–కృష్ణబీ అక్కన్నపేట–మెదక్ పనులు పూర్తి కాగా.. సిద్దిపేట–కొత్తపల్లి పనులు కొనసాగుతున్నాయి.

ఇవి కాకుండా.. 368 కిలోమీటర్ల డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ పనులు పూర్తయ్యాయి. యాదాద్రి వరకు రూ.412 కోట్లతో రెండోదశ ఎంఎంటీఎస్ పనులు పూర్తయ్యాయి.

దీంతోపాటుగా కాజీపేట–బల్లార్షా ట్రిప్లింగ్ కాజీపేట–విజవాడ ట్రిప్లింగ్, కాజీపేట బైపాస్ పనులు కీలకమైనవి.

గత పదేళ్లలోతెలంగాణలో.. 1,828 కిలోమీటర్ల ట్రాక్ విద్యుదీకరణ పూర్తయింది. యూపీయే పదేళ్ల హయాంతో పోలిస్తే.. మూడురెట్లు, నాలుగురెట్ల ఎక్కువ పని ఒక్క తెలంగాణలోనే జరిగింది. దేశవ్యాప్తంగా ఈ సంఖ్య మరింత ఎక్కువే.తెలంగాణలో 617 కిలోమీటర్లను కవర్ చేస్తూ 63 స్టేషన్లలో కవచ్ సిస్టమ్ అమలవుతోంది.

ఇవి కాకుండా.. 121 అన్–మ్యాన్డ్ లెవల్ క్రాసింగ్స్ ను, 203 మ్యాన్డ్ లెవల్ క్రాసింగ్స్ ను గత పదేళ్లలో తొలగించాం. తెలంగాణలో ఈ పదేళ్లలో

268 RUBలు, 40 RoBలు, 42 ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణం జరిగింది. రైల్వేస్టేషన్లలో భద్రత కోసం 21 లొకేషన్స్ లో 346 సీసీటీవీలు ఏర్పాటు చేశాం. నిర్భయ ఫండ్ ద్వారా మిగిలిన చోట్ల కూడా సీసీటీవీల ఏర్పాటు ప్రక్రియ జరుగుతోంది. రాష్ట్రంలోని 40 రైల్వేస్టేషన్లను అమృత్ భారత్ పథకంలో భాగంగా.. సుందరంగా ఆధునీకరిస్తున్నాం.

# క్లీన్ ఎనర్జీ కోసం గ్లోబల్ యూనివర్శిటీ ఏర్పాటు

షేర్ చేసుకోవడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి క్లీన్ ఎనర్జీ, సర్క్యులర్ ఎకానమీ కోసం గ్లోబల్ యూనివర్శిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నాం. రాష్ట్రంలో 40 %+ఔ% సౌరశక్తి, 20 %+ఔ% పవన శక్తి, 12 %+ఔ% పంప్‌డ్ స్టోరేజ్, 25 %+ఔ% బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, 1 %మీూాఖా% గ్రీన్ హైడ్రోజన్ , డెరివేటివ్స్, 2500 %ఖుూాణ% బయో ఫ్యూయల్స్‌తో పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాలను రాష్ట్రం నిర్దేశించుకుంది.

ఎలక్ట్రిక్ వాహనాల కోసం 500 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీలో ఇప్పటి వరకు 4335.28 మెగావాట్ల సోలార్, 4083.57 మెగావాట్ల పవన విద్యుత్, 443 మెగావాట్ల బయో ఎనర్జీ, 36 మెగావాట్ల వేస్ట్ టు ఎనర్జీ ఉత్పత్తి ఉంది. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో దాదాపు 4,000 మెగావాట్ల సోలార్ పవర్ పార్కులను ఏర్పాటు చేశాం. ప్రకాశం జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లాలో మరో 2,700 మెగావాట్ల సోలార్ సామర్థ్యం పార్కులు రానున్నాయి" అని సీఎం తెలిపారు.

"ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ఏపీలో 10 లక్షల ఇళ్లలో రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ని లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ప్రభుత్వ భవనాలను కూడా సోలార్ విద్యుత్ కేంద్రాలుగా మారుస్తాం. గతంలో పీపీపీ విధానం అమలు చేశాం. ఇప్పుడు పీ4 విధానాన్ని పరిచయం చేస్తున్నాను. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్.

పునరుత్పాదక శక్తిలో ప్రజలను భాగస్వాములుగా చేర్చాలని నేను కోరుకుంటున్నాను. రాష్ట్రంలో కొత్తగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024ను తీసుకువస్తాం. ఈ పాలసీ ముసాయిదా కింద ప్రతిపాదించబడిన ప్రోత్సాహకాలను వివరిస్తూ, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది" అని ముఖ్యమంత్రి అన్నారు.

'ప్రభుత్వం పవన విద్యుత్ ప్రాజెక్టులు, టర్బైన్ తయారీదారుల అభివృద్ధికి కీలకమైన ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఆర్ఈ పరికరాల తయారీకి, ఆర్ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల అభివృద్ధిని ప్రోత్సహించడానికి ట్రాన్స్‌మిషన్, వీలింగ్ ఛార్జీలను మాఫీ చేస్తుంది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి వాటికి వడ్డీ రాయితీలను అందిస్తుంది. ఆర్ఈ పరికరాల తయారీదారులకు ఉత్పత్తి ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. తదుపరి విప్లవం గ్రీన్ ఎనర్జీ విప్లవం. దీన్ని భారత దేశం అందిపుచ్చుకోవాలి" అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

అనంతపురంలో సోలార్ పార్కుల ఏర్పాటుకుగాను ఆంధ్రప్రదేశ్ తరపున ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కేంద్ర మంత్రి ప్రల్హాద్ జోషి నుండి అవార్డును అందుకున్నారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇతర ఇంధన శాఖ అధికారులు పాల్గొన్నారు. సదస్సుకు వచ్చిన జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. రెన్యువబుల్ ఎనర్జీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు పారిశ్రామిక వేత్తలకు వివరించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.









జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 17, సెప్టెంబర్ 2024

# సునీల్‌ను సస్పెండ్ చేసి అరెస్టు చేయాల్సిందే

**ఉండి,మహానాడు:**
ఒకేసారి ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని ఉండి శాసనసభ్యులు రఘు రామ కృష్ణంరాజు అన్నారు. ఇప్పటివరకు ఒకేసారి ముగ్గురు ఐపీఎస్ అధికారులపై ఎవరు కూడా ఏకకాలంలో సస్పెండ్ చేసిన దాఖలాలు లేవని ఆయన తెలిపారు. ఇదొక సాహసోపేతమైన నిర్ణయమని ఆయన పేర్కొన్నారు.

కాదంబరి జత్వాని ఫిర్యాదు మేరకు సీనియర్ ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులు ను సస్పెండ్ చేయడం పట్ల తాను సంతృప్తి చెందానని రఘురామకృష్ణం రాజు తెలిపారు. నా కేసులో ఉన్న ముగ్గురు అధికారులలో, ఒకరిపై చర్యలు తీసుకున్నట్లుగా భావిస్తున్నానన్నారు.

పీవీ సునీల్ కుమార్ దారుణమైన నేరస్తుడని పేర్కొన్న రఘురామకృష్ణంరాజు, తన ప్రమోషన్ కోసం చాలా దారుణంగా వ్యవహరించిన తీరు, వర్ణించడానికి మాటలు లేవన్నారు. నా కేసులో అతని పాత్ర స్పష్టమని, పోలీసులకు కూడా వివరాలు తెలుసునన్నారు. అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి విజయ్ పాల్ కూడా జత్వాని కేసులో విశాల్ గున్ని తరహాలో వ్యవహరించారన్నారు.

ఈ కేసులో విజయ్ పాల్ ను పట్టుకుంటే, అన్ని వివరాలు తెలుస్తాయన్నారు. విజయ్ పాల్ రిటైర్డ్ అధికారి అని అతన్ని సస్పెండ్ చేయాలనడం సమంజసం కాదన్నారు. విజయ్ పాల్ పరారీలో ఉండగా ఇప్పటివరకు పట్టుకోకపోవడం అన్నది పోలీసుల బాధ్యత రాహిత్యమన్నారు. విజయ్ పాల్ ను పట్టుకోవాలంటే పోలీసులు పది నిమిషాలలో పట్టుకోగలరన్నారు. ఇదంతా దొంగ పోలీస్ ఆట మాదిరిగా ఉందని రఘురామకృష్ణంరాజు విమర్శించారు.

ఎఫ్ఐఆర్ లో పీవీ సునీల్ కుమార్ పాత్ర స్పష్టంగా ఉందని పేర్కొన్న ఆయన, మొన్న కంప్లైంట్ ఇస్తే నిన్న కేసు పెట్టలేదన్నారు. ప్రాథమిక విచారణ జరిపిన అనంతరం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. సునీల్ కుమార్ ను వెంటనే సస్పెండ్ చేయాలన్న ఆయన తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. ఇప్పటివరకు పీవీ సునీల్ కుమార్ ను సస్పెండ్ చేయకపోవడం బాధాకరమన్నారు.

ఇటీవల వరదలపై కూడా పీవీ సునీల్ కుమార్, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో తప్పుడు ప్రచారాన్ని సోషల్ మీడియాలో చేశారన్నారు. సునీల్ కుమార్ కు అనైతికంగా ఒక స్వచ్ఛంద సంస్థ ఉందని పేర్కొన్న ఆయన, ఐపీఎస్ అధికారులు సర్వీస్ రూల్స్ ప్రకారం స్వచ్ఛంద సంస్థలను నడపడానికి వీలు లేదన్నారు. గతంలో ఎన్నోసార్లు నేను ఇదే అంశంపై ఫిర్యాదు చేసినప్పటికీ, జగన్మోహన్ రెడ్డి, పీవీ సునీల్ కుమార్ కు వంతపాడి కొమ్ముకాశారన్నారు.

ఎయిమ్ అనే ఎయిమ్‌లెస్ సంస్థను నిర్వహిస్తూ, నాకు లక్షలాదిమంది మద్దతుదారులు ఉన్నారని, ఇన్ని ఓట్లను వేయించ గలనని రాజకీయ నేతలతో బేరసారాలను కొనసాగిస్తారు. ఈ ప్రభుత్వంపై కూడా అటువంటి ప్రయోగం ఏమైనా చేశారేమో నాకు తెలియదు. అటువంటి సర్వైవల్ మంత్రాన్ని ప్రయోగించడంలో పీవీ సునీల్ కుమార్ సిద్ధహస్తుడని పేర్కొన్నారు. అటువంటి వ్యక్తులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నమ్మే వ్యక్తి కాదన్నారు.

అది నా పరిపూర్ణ విశ్వాసం అని, నిన్న ఒక వికెట్ సస్పెన్షన్ రూపంలో కూలిందని, రానున్న రెండు రోజుల్లో పీవీ సునీల్ కుమార్ పేరు కూడా, సస్పెన్షన్ లిస్టులో ఉంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పి వి సునీల్ కుమార్ రాజకీయాస్త్రాలు జగన్మోహన్ రెడ్డి పై పనిచేస్తాయని, ఎంతో రాజకీయ అనుభవం ఉన్న మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై పనిచేయవన్నారు.

అతని క్యాస్ట్, రిలీజియన్ చూసి భయపడుతున్నారా? అని నన్ను కొంతమంది రాజకీయ నాయకులు ప్రశ్నించారన్నారు. నేరం ఎవరు చేసినా నేరమేనని, నేరానికి కులం మతం లేద న్నారు. ఈ వారంలో సునీల్ కుమార్ సస్పెన్షన్ ఉంటుందని విశ్వసిస్తున్నట్లు రఘురామ కృష్ణంరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. సీతారామాంజనేయులు గతంలో విజయవాడ, గుంటూరు, కర్నూలు, కడప, ఖమ్మం జిల్లాలలో పనిచేశారని, అతనిపై గతంలో ఇదే తరహా ఆరోపణలు ఉన్నాయన్నారు. గతంలో వార్తాపత్రికలను చూసి కమ్యూనిస్టు నాయకులు ఒక అంచనాకు వచ్చి ఉంటారన్నారు.

డీజీపీ నోట్ పెట్టిన వెంటనే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముగ్గురు ఐపీఎస్ సీనియర్ అధికారులను సస్పెండ్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. డీజీ, ఐజి స్థాయి అధికారులతో పాటు, ఎస్పీ నుంచి డిఐజి హోదా కు పదోన్నతి పొందనున్న విశాల్ గున్ని అనే అధికారిని సస్పెండ్ చేశారన్నారు. వీరిని అరెస్టు కూడా చేసే అవకాశాలు లేకపోలేదని పేర్కొన్నారు.

సోమవారం నాడు ఉండి నియోజకవర్గ కేంద్రంలో రఘురామకృష్ణం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... కాదంబరి జత్వాని అనే సినీ నటిని దారుణంగా హింసించడంలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు కీలక పాత్ర పోషించారని ఆమె పేర్కొన్నట్లు తెలిపారు. ముంబై నుంచి ఆమె ను అప్పటి ప్రభుత్వంలోని కీలక నేతల మెప్పు పొందేందుకు అక్రమంగా ఎత్తుకొచ్చా రన్నారు.

అబ్బెబ్బే ఆమెను ఎత్తుకు రాలేదని, అక్కడి నుంచి తీసుకువచ్చిన తర్వాత మెజిస్ట్రేట్ ముందు కూడా హాజరు



పరచామని సాక్షి దినపత్రికలో రాశారన్నారు. ఇదంతా మేనేజ్మెంట్ సర్వీసని నేమ్ సెక్ కు ఉంటుందని... ఇవన్నీ తెలిసిన వ్యవహారాలనే, మేజిస్ట్రేట్ ను కూడా బెదిరిస్తార న్నారు. ఇవన్నీ నేను పడిన వాడిని కదా...నాకంటే బాగా ఎవరికి తెలుసనన్నారు.

అంతా ఫ్రాడ్ అని పేర్కొన్న రఘురామ కృష్ణంరాజు, ఆ అమ్మాయి (కాదంబరీ జత్వాని)ని ఎత్తుకొచ్చి హింసించార న్నారు. కాదంబరి జత్వాని తన ఫిర్యాదులో చెప్పలేని ఎన్నో విషయాలు తనకు ఇతరుల ద్వారా తెలిశాయన్నారు. ఇటీవల జత్వాని, ముగ్గురు పోలీసు అధికారులపై ఫిర్యాదు చేసి వారి పాత్ర గురించి వివరించిందన్నారు. పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు.

పోలీసులు ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారుల పాత్రపై విచారణ జరిపి, కిందిస్థాయి అధికారుల వద్ద నుంచి సాక్ష్యాధికారాలను సేకరించి, వారిపై చర్యలకు సిఫార్సు చేయడం జరిగిందన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయక ముందే ఈ పనికిమాలిన వాళ్ళు ముందస్తుగానే ముంబై విమానానికి టికెట్లు బుక్ చేసుకుని, కాదంబరి జత్వాని ని ఎత్తుకొచ్చారు.

అలాగే నా కేసులోనూ సేమ్ టు సేమ్ వ్యవహరించారని తెలిపారు. నా కేసులో ఎఫ్ఐఆర్ ఉదయం 10 గంటలకు నమోదైతే, ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే రెండు రోజుల ముందే నన్ను ఎత్తుకు రావాలని ప్లాన్ చేశారన్నారు. అలాగే జత్వానిని ఎత్తు రావడానికి ముందుగానే విమాన టికెట్లను బుక్ చేసుకున్నారని తెలిపారు. రంజాన్ పండుగ సెలవు దినం రోజే నన్ను ఎత్తుకు వచ్చేందుకు ప్లాన్ చేశారని వెల్లడించారు.

మొన్నటిదాకా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కేసును చంద్రబాబు నాయుడు ఆలస్యం చేస్తున్నారని, అన్యాయం చేస్తున్న వారిని ఉపేక్షించడం సరి కాదని చాలామంది మాట్లాడడం జరిగిందన్నారు. అన్నిటికీ దీటుగా సమయం రావాలి. పద్ధతి ప్రకారం జరగాలి. కక్షతో జరగకూడదని, విజయవాడ కమిషనర్ చేత విచారణను డీటెయిల్ గా చేయించడం జరిగిందన్నారు. అవన్నీ ఫ్రాడ్ అని తేలిన తర్వాత కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు ఫేక్ అని తేలింది అన్నారు.

ఇన్వెస్టిగేషన్ చేసిన అధికారులు ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారుల అక్రమాలను ఆధారాలతో సహా నిరూపించి, చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. హడావడి చేయకుండా, చాలా పద్ధతి ప్రకారం చర్యలు తీసుకొని ప్రజల్లో ధైర్యం, ధైర్యం కల్పించడం జరిగిందన్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులను ఉపేక్షించేది లేదని నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు స్పష్టమైన సంకేతాలను ఇచ్చారన్నారు .

సీనియర్ ఐపీఎస్ అధికారులు క్యాట్ కు, కోర్టుకు వెళ్లిన సుప్రీంకోర్టుకు వెళ్లినా ఇటువంటి ఆకృత్యాలకు పాల్పడిన సీనియర్ ఐపీఎస్ లకు శిక్ష తప్పదని హెచ్చరించారు. సీనియర్ ఐపీఎస్ అధికారులు చేసిన అక్రమాలు పోలీసు వ్యవస్థకు మాయ మచ్చగా మిగిలిపోతుందని, ఎవరు తప్పు చేసినా డీజీ స్థాయి అధికారి అయిన ఆకృత్యాలు చేశారంటే, ఈ ప్రభుత్వం శిక్షిస్తుందన్న సంకేతాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాటల వ్యక్తి కాదు... చేతల వ్యక్తి అని చేసి చూపించారన్నారు. తెదేపా కార్యకర్తలు అందరికీ ధైర్యాన్ని కలిగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

జత్వాని కేసులో పురోగతి ఉన్నట్టుగా, మీ కేసులో ఎందుకు లేదన్న మీడియా ప్రతినిధుల ప్రశ్నకు, ఆడపిల్లల కేసులో స్పీడు లేకపోతే దారుణమైన చెడ్డ పేరు వస్తుందన్నారు. ఎంత స్పీడ్ గా కేసు పరిష్కారం చేస్తే అంత మంచిది అన్నారు.. రఘురామకృష్ణంరాజు ఫిర్యాదు చేసిన కేసు సంగతి ఏమిటన్న మీడియా ప్రతినిధుల ప్రశ్నకు.. ఎఫ్ఐఆర్ నమోదయి రెండు నెలలు దాటిందన్నారు. జూలై 11వ తేదీన ఫిర్యాదు తర్వాత, 30 రోజులు అనంతరం కేసు నమోదయిందన్నారు.

# అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ

**హైదరాబాద్,మహానాడు:**
రేషన్ కార్డులు, హెల్త్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.అక్టోబర్ లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది.

సెప్టెంబర్ 16న కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు.

కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామని చెప్పారు మంత్రి ఉత్తమ్. తెల్ల రేషన్ కార్డు అర్హులు ఎవరనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు.

రేషన్ కార్డుల నిబంధనలు ఎలా ఉండాలని పార్టీలకు లేఖ రాశామన్నారు.. కొంతమంది ప్రజాప్రతినిధులు విలువైన సూచ నలు చేశారు. వచ్చిన సూచనలన్నీ సమావేశంలో చర్చించామని తెలిపారు.

రాష్ట్రంలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు మంత్రి ఉత్తమ్. అందరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే



ఇచ్చింది..అవి కూడా బై ఎలక్షన్ వచ్చిన నియోజకవర్గాల్లోనే రేషన్ కార్డులు ఇచ్చారు.

బీఆర్ఎస్ రాష్ట్రమంతా ఏ నాడు రేషన్ కార్డులు ఇవ్వలేదు . మేం పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేస్తాం. సెప్టెంబర్ 21 నమరోసారి కేబినెట్ సబ్ కమిటీ భేటీ ఉంటుంది.

ఈ నెలాఖరులోగా కేబినెట్ కమిటి రిపోర్ట్ ఇస్తుంది. అక్టోబర్‌లో అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రులు వెల్లడించారు.



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.3లక్షలు విరాళంగా అందజేసిన సినీ నటుడు అలీ



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.10లక్షలు విరాళంగా అందించిన సినీ నటుడు విశ్వక్ సేన్

# పవన్‌కు వంద మార్కులు

- పవన్ కల్యాణ్ బాధ్యతలు చేపట్టిన 100 రోజులలోపే ప్రపంచ రికార్డు
- ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామ సభల నిర్వహణ ప్రపంచ రికార్డుగా నమోదు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధిచే రికార్డు పత్రం ప్రదానం

**మంగళగిరి,మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించిన 100 రోజులలోపే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభల నిర్వహణ ప్రపంచ రికార్డు సాధించింది. ఆగస్టు 23వ తేదీన 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించారు.

రూ.4500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసింది. ఈ మేరకు సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని పవన్ కల్యాణ్ నివా సంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు సంబంధించిన పత్రాన్ని, మెడల్ ను వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి అందచేశారు.

గ్రామాలకు స్వపరిపాలన అందించాలనే ఆకాంక్షతో మొదలైన ఈ ప్రయాణంలో ఈ కొత్త మైలు రాయిని అందుకోవడం ఆనందంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామ సభలు విజయవంతం చేయడంలో భాగస్వాములైన అధికార యంత్రాంగానికి, స్థానిక సంస్థల ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. గ్రామ సభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియచేశారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు గ్రామసభల్లో భాగస్వాములైనందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి డైరెక్టర్ కృష్ణ తేజ, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్, సంయుక్త కమిషనర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం దిశగా...

గ్రామాలు పచ్చగా ఉంటేనే దేశం కళకళలాడుతుందంటారు జాతిపిత మహాత్మా గాంధీ. ఆ స్ఫూర్తితో గ్రామ స్వరాజ్యం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలంగా అడుగులు వేస్తోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామాల అభివృద్ధిపై చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారు. దీనిలో భాగంగా స్థానిక సంస్థల పాలన బలంగా ఉండాలన్నది ఆలోచన.

గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు ఆయా గ్రామస్థులే నిర్ణయించుకునే అధికారం ఉందని, గ్రామసభల్లో చర్చించి తీర్మానం చేసుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణుల్లో గ్రామసభల తీరు తెన్నులపై చైతన్యం కలిగించడంలో పవన్ కల్యాణ్ ముందడుగు వేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు స్వపరిపాలన, సుపరిపాలన దిశగా అడుగలు వేస్తున్నాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధించి 'స్వర్ణ పంచాయతీ'లుగా అభివృద్ధి చెందేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వం ముందున్న లక్ష్యం.

ఇందులో భాగంగా ఆగస్టు 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేసారి ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించాం. పండుగ వాతావరణంలో జరిగిన ఈ గ్రామసభల్లో లక్షలాది గ్రామీణులు, రైతులు, కూలీలు, అధికారులు, కలెక్టర్లు, మంత్రులు, ఎంపీ,




ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వానపల్లి గ్రామంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మైసూరవారిపల్లెలో నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొన్నారు.

ఈ సభల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో సాగించే అభివృద్ధి పనులు మీద, వివిధ పథకాలు ఉపయోగించుకొని గ్రామాలు ఎలా అభివృద్ధి బాటలో సాగలన్నదానిపై విస్తృత్తంగా చర్చ జరిగింది. గ్రామసభల్లో ఒకేరోజున రాష్ట్ర వ్యాప్తంగా రూ.4,500 కోట్ల పనులను ఆమోదించారు. 87 విభిన్న పనులకు సంబంధించి తీర్మానాలు చేశారు. ఈ పనుల వల్ల 9 కోట్ల మందికి ఉపాధి లభించేలా, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి ఫలాలు అందేలా గ్రామసభల్లో నిర్ణయాలు జరిగాయి.

గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, పశువుల పాకలు, చెరువుల పూడికతీత, హార్టికల్చర్ పనులు, చెక్ డ్యాం నిర్మాణం, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు తదితర పనులను చేసుకునేందుకు గ్రామస్థులంతా ఒకేసారి రాష్ట్రంలో ఆమోదం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలను తూతూమంత్రంగా నిర్వహించకుండా గ్రామీణులంతా కలిసి కూర్చొని చర్చించిన తర్వాత నిర్ణయాలు తీసుకునేలా చైతన్యం కలిగించింది. మహిళలు, యువత గ్రామసభలకు తరలివచ్చి గ్రామానికి ఏమి అవసరమో దానిపై చర్చించి, తీర్మానం చేసేలా ప్రోత్సహించింది.

రాష్ట్రమంతటా ఒకేసారి జరిగిన ఈ గ్రామ సభల నిర్వహణ కార్యక్రమం భారతదేశంలోనే జరిగిన అతి పెద్ద గ్రామపాలన కార్యక్రమంగా ప్రపంచ రికార్డులకెక్కింది. ఇదే స్ఫూర్తిని, గ్రామాల భవిష్యత్తు కీర్తిని, కొండంత ఆశయ దీప్తితో ముందుకు తీసుకెళ్లి గ్రామ స్వపరిపాలనలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలపాలన్నదే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లక్ష్యం.

## బిగ్ టీవీపై పెద్దిరెడ్డి
# 50 కోట్లకు పరువునష్టం నోటీసు

- ఈటీవీ, మహాన్యూస్ మీడియా సంస్థలకు రూ.100 కోట్లకు పరువునష్టం నోటీసులు

**తిరుపతి,మహానాడు:**
తన లక్ష్యంగా కొన్ని మీడియా చానెళ్లు చేస్తున్న ప్రచారంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి న్యాయపోరాటానికి సిద్ధమవు తున్నారు. అందులో భాగంగా ఆయన బిగ్‌టీవీకి 50 కోట్ల రూపా యలకు పరువునష్టం నోటీసు పంపించారు.

బిగ్ టీవీ తెలుగు న్యూస్ చానల్ తనపై అసత్య ప్రచారం చేస్తోందంటూ మాజీ మంత్రి, వైసీపీ నేత పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ధ్వజమెత్తారు. ఆ చానల్ కు రూ.50 కోట్లకు పరువునష్టం నోటీసులు పంపారు. ఈ విషయాన్ని పెద్దిరెడ్డి వెల్లడించారు.

తనపై విష ప్రచారం చేసిన మరో మీడియా సంస్థకు నోటీసులు పంపినట్లు తెలిపారు. తన న్యాయవాదుల ద్వారా నోటీసులు పంపినట్లు వివరించారు. తనపై నిరాధార వార్తలు ప్రసారం చేసి,




వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వారిపై న్యాయపరంగా కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నట్టు పెద్దిరెడ్డి వెల్లడించారు. పెద్దిరెడ్డి ఇప్పటికే ఈటీవీ, మహాన్యూస్ మీడియా సంస్థలకు రూ.100 కోట్లకు పరువునష్టం నోటీసులు పంపారు.

జనం గుండె చప్పుడు

మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 17, సెప్టెంబర్ 2024

## విమోచన విలీనం విషయంలో

# బిజెపి పాత్ర ఏ మాత్రం లేదు

- ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి



హైదరాబాద్,మహానాడు:

భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్రం విలీనం, విమోచన విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్రను పోషించింది. అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన పాత్ర మరువలేనిది.ఎలాంటి రక్తపాతం లేకుండా చతురతను ప్రదర్శించి, రాజనీతితో సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం ప్రభుత్వాన్ని ఒప్పించి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలోకి విలీనం చేయించారు.

హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలోకి విలీనం చేయించడంలో కాంగ్రెస్ పార్టీ కీలకంగా వ్యవహరించింది. ఈ ఖ్యాతి అప్పుడు హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు, కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది. ఏమాత్రం విషయ పరిజ్ఞానం లేని బీజేపీ సహా ఇతర పార్టీల నాయకులు విమోచన, విలీనం విషయంలో అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారు.

విమోచన విలీనం చరిత్ర తెలియకుండానే బిజెపి నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. వాస్తవానికి చెప్పాలంటే హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయ్యే నాటికి బిజెపి పుట్టనే లేదన్న విషయాన్ని ఆ పార్టీ నాయకులు మరిచిపోతున్నారు. విమోచన విలీనం విషయంలో బిజెపి పాత్ర ఏ మాత్రం లేదు.

చరిత్ర ఆధారంగా భవిష్యత్ నిర్మాణం జరుగుతుంది. చరిత్రను ఎవరూ మార్చలేరు. విమోచన విలీనం చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేయడం బిజెపి నాయకులకు ఏమాత్రం తగదు. భావి తరాలకు చారిత్రక వాస్తవాలు తెలిపాల్సిన బాధ్యత రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఉంటుంది.

రాజకీయాల కోసం చరిత్రను విస్మరిస్తే రాజకీయ పార్టీల ఉనికి గాని బిజెపి పరువు గాని బజారుపాలు అవుతుంది. హైదరాబాద్ రాష్ట్రం భారత దేశంలో విలీనం, విమోచన అంశంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే కీలకమైన పాత్రను పోషించిందన్న చారిత్రక వాస్తవాన్ని ఎవరు కూడా మరిచిపోవద్దు. ఈ విషయంలో బిజెపి సహా పలు పార్టీల నాయకులు నోటికి వచ్చింది మాట్లాడుతున్నారు. ఇది ఏమాత్రం మంచిది కాదు.

## గుంటూరు యార్డ్‌లో పిల్లర్ల దశలో

# ఆగిన శీతల గోదాముల నిర్మాణం

- శీతల గోదాములు లేక పంటను నిల్వ చేసేందుకు విలవిల
- రైతన్నల అగచాట్లు



గుంటూరు, మహానాడు:

మిర్చి పంట గుర్తుకువస్తే వెంటనే గుంటూరు జిల్లా పేరు గుర్తుకు రావడం సహజం. వచ్చిన దిగుబడులకు గిట్టుబాటు ధరలు లభిస్తే పొలాల వద్ద కొందరు, మరి కొంతమంది గుంటూరు మిర్చి యార్డ్‌లో పంటను విక్రయిస్తారు. ధరలు ఆశాజనకంగా లేని సమయంలో ప్రైవేట్ శీతల గోదాములలో నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి.

పసుపు, మినుము, కందులు పండించే అన్నదాతలదీ ఇదే పరిస్థితి.అయితే నిల్వ చేసేందుకు గోదాములు లేక అన్నదాతలు ఆర్థికంగా విలవిల్లాడిపోతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గుంటూరు, నరసరావుపేట, చిలకలూరిపేట, దుగ్గిరాలలో నిర్మాణానికి నిధులు కేటాయించింది.

వీటికి సంబంధించి నిర్మాణాలు ప్రారంభమైన తర్వాత అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం అప్పటి వరకు చేపట్టిన పనులు నిలిపివేయాలని ఆదేశించింది. దీంతో గుంటూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శీతల గోదాముల నిర్మాణం పిల్లర్ల దశలో ఆగిపోయింది.

ఒకవైపు పెట్టుబడులు పెరిగి, మరో వైపు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇది మరింత భారంగా మారిందని రైతు సంఘాల నాయకులు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వమైనా ఆగిపోయిన నిర్మాణం పూర్తిచేయాలని కోరుతున్నారు.

## సంక్షేమ హాస్టళ్లను మీ సర్కారు

# సంక్షోభ హాస్టళ్లుగా మార్చింది

- రాష్ట్రంలో రోజురోజుకీ పతనమవుతున్న విద్యావ్యవస్థ. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యల తక్షణ పరిష్కారం కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ.

హైదరాబాద్,మహానాడు:

రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని 9 నెలల కాంగ్రెస్ సర్కారు పాలనలో సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా మారాయని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్‌రావు విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లు సమస్యలతో సతమవుతున్నా, ఒక్కరూ వాటిపై దృష్టి సారించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగలేఖ రాశారు. లేఖ పూర్తి పాఠం ఇదీ..

గౌరవ ముఖ్యమంత్రి గారికి,

**విషయం:** రాష్ట్రంలో రోజురోజుకీ పతనమవుతున్న విద్యా వ్యవస్థ. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు- తక్షణ పరిష్కారం గురించి.

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందన్న మాటలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ గారు రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించారు.

కానీ 9 నెలల మీ పాలన వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. పురుగులు లేని భోజనం కోసం, పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి కోసం, కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్లెక్కి నిరసనలు తెలియజేస్తున్నారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, మరోవైపు ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయి.

మీ ప్రభుత్వ లెక్కలే ఈ వాస్తవాలను చెబుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1864 ఉంటే, 30లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447 ఉన్నాయి. వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609. అంటే మీ 9 నెలల మీ పాలనలో మొత్తం 26,287 ప్రభుత్వ పాఠశాలలకు గాను దాదాపు 20వేల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

ఇక గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. కేసీఆర్ గారి పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఖ్యాతి గడించిన గురుకులాలు మీ పాలనలో సమస్యలకు నిలయాలుగా మారాయి. గురుకులాల దుస్థితి గురించి వార్తలు నిత్యకృత్యమైనా మీ ప్రభుత్వానికి పట్టింపులేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో కృషి చేసి పటిష్టపరిచిన గురుకులాలను మీ ప్రభుత్వం 9 నెలల్లోనే ధ్వంసం చేసింది. సంక్షేమ హాస్టళ్లను, సంక్షోభ హాస్టళ్లుగా మార్చింది.

పరిశుభ్రత లోపించి మురుగు, చెత్త చెదారంతో నిండి కంపు కొడుతున్నాయి. పాఠశాల నుంచి కళాశాల వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా ఏ హాస్టల్ చూసినా దుర్భర పరిస్థితులే ఉన్నాయి. కుక్కకాటు, పాముకాటు, ఎలుక కాట్లతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రతి రోజూ ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయి.

ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటి వరకు 715 మందికి పైగా విద్యార్థులు ఆస్పత్రుల పాలు కాగా, 40పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యంత బాధాకరమైన విషయం ఇది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం.

ప్రభుత్వ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకుల సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యల వివరాలను మీకు లేఖ ద్వారా తెలియజేస్తున్నాం. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

1. ఈ విద్యా సంవత్సరంలోనే దాదాపు 1900 పాఠశాలలు మూతపడ్డాయి. వాటిని తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు విద్యను చేరువచేయండి.
2. పదోన్నతులు పొందిన కారణంగా ఏర్పడిన ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించి విద్యా బోధన జరిగేలా చూడాలి.
3. పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపించింది. తాగునీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలి.
4. సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను అటకెక్కించారు. వెంటనే పునర్ ప్రారంభించి, స్కూల్ డ్రాపౌట్స్ తగ్గించేలా చూడాలి.
5. మార్చి నుంచి ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే విడుదల చేయాలి. గొడ్డుకారంతో పిల్లలు అన్నం తినే దుస్థిని మార్చండి.
6. ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉన్న సంక్షేమ హాస్టళ్లల్లో పని చేసే అవుట్ సోర్సింగ్ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి.
7. పది నెలలుగా పెండింగ్ లో ఉన్న వసతి గృహాల అద్దెలు చెల్లించాలి. వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి.
8. ఈ ఏడాది ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు గురుకుల పాఠశాల విద్యార్థులకు రావాల్సిన రూ. 62 ( కాస్మోటిక్ రూ.50, హెయిర్ కటింగ్ రూ.12) ఇప్పటి వరకు అందలేదు.






9. కాలేజీ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి నెల అందాల్సిన రూ.500 పాకెట్ మనీ ఇప్పటి వరకు అందలేదు. వెంటనే చెల్లించాలి.
10. పాఠశాల వసతి గృహాల్లో ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, జూన్, జులై, ఆగస్టు నెలల డైట్ చార్జీలు పెండింగ్‌లో ఉండగా, కళాశాల వసతి గృహాలకు సంబంధించి గత 7 నెలల నుంచి పెండింగ్ లో ఉన్నాయి.
11. వార్డెన్లు అప్పులు తెచ్చి, బంగారాన్ని కుదువ పెట్టి విద్యార్థులకు భోజనాలు పెట్టే పరిస్థితి ఏర్పడింది. వెంటనే పెండింగ్ డైట్ చార్జీలను చెల్లించాలి. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు మార్కెట్ రేటుగా అనుగుణంగా పెంచాలి.
12. ఎస్సీ గురుకుల విద్యార్థులకు నాలుగు జతల స్కూల్ యూనిఫార్మ్స్ ఇప్పటివరకు అందలేదు. వెంటనే అందించాలి.
13. వసతి గృహాల్లోని కిటికీలకు దోమలు రాకుండా ఉండేందుకు జాలీలు ఏర్పాటు చేయాలి. చలికాలంలో వేడి నీళ్లతో స్నానం చేసేందుకు గాను సోలార్ పలకల గీజర్లు ఏర్పాటు చేయాలి.
14. వసతి గృహాల నిర్వహణకు ప్రతి నెల ఇచ్చే పదివేల రూపాయలు వెంటనే విడుదల చేయాలి.
15. బీసీ వసతి గృహాలలో నేటి వరకు బెడ్ షీట్స్, కార్పెట్స్ సరఫరా జరుగలేదు. స్కూల్ బ్యాగ్స్, స్వెటర్స్, మంకీ క్యాప్స్, రగ్గులు, రెండు రకాల బూట్లు ఇప్పటి వరకు అందించలేదు. వెంటనే అందించాలని కోరుతున్నాం.

ఇట్లు
**టి.హరీశ్ రావు,**
**ఎమ్మెల్యే సిద్దిపేట**

# నాకు రిక్తహస్తమే మిగిలింది



- ఈ ప్రభుత్వం రావడంలో నేను కీలక పాత్ర పోషించా
- నాలాగే షాక్ తగిలినా కార్యకర్తలు తట్టుకునే ధైర్యంతో ఉండాలి
- కార్యకర్తలపై జగన్మోహన్ రెడ్డి పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- కాలువలు, డ్రైన్లు, చెరువుల ఆక్రమణలను తొలగిస్తామని మంత్రి నారాయణ పేర్కొనడం హర్షణీయం
- ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు

ఉండి,మహానాడు:

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఈనెల 20వ తేదీ నాటికి కొన్ని, దసరా నాటికి పూర్తిగా పంపిణీ చేయనున్నట్లు ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలపై నమోదైన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. 15 పదవుల కోసం 30 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు.

"జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూలిపోవడంలో, ఈ ప్రభుత్వం రావడంలో నేను కీలక పాత్ర పోషించాను. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నాకు మంత్రి పదవి వస్తుందని అందరు పేర్కొన్నారు. కానీ నాకు రిక్త హస్తమే మిగిలింది. నాలాగే షాక్ తగిలినా, తట్టుకునే ధైర్యాన్ని కార్యకర్తలు కలిగి ఉండాల"న్నారు.

కాలువలు, డ్రైన్లు, చెరువులు ఆక్రమణలను తొలగిస్తామని మంత్రి నారాయణ పేర్కొనడం హర్ష ణీ యమని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. బుడమేరు ఆక్రమణలను తొలగించి 9000 క్యూసెక్కుల నుంచి 37వేల క్యూసెక్కుల ప్రవాహం ప్రవహించే విధంగా వెడల్పు చేస్తామని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పేర్కొన్నారని తెలిపారు.

బుడమేరు వెడల్పు చేసినప్పటికీ, వాటితోపాటు కొల్లేరు, ఉప్పుటేరుల విస్తీర్ణాన్ని పెంచాలన్నారు. బుడమేరు ప్రవాహాన్ని తగ్గట్టుగా కొల్లేరును, ఉప్పుటేరు సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ఉప్పుటేరు సామర్థ్యం పెంచకపోతే సమీప గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.

ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు, అటవీ సంరక్షణ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. బుడమేరు, తమ్మిలేరు, కొల్లేరు నుంచి ప్రవాహం వచ్చి మన దగ్గర సముద్రంలో కలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి శాశ్వత ముంపు సమస్య పరిష్కారం కోసం సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని కోరారు.

### మూడు నెలల క్రితమే కాలువల ఆక్రమణల ప్రక్షాళన చేపట్టాం

ఉండి నియోజకవర్గ పరిధిలో మూడు నెలల క్రితమే కాలువల ఆక్రమణ ప్రక్షాళన చేపట్టామని రఘు రామ కృష్ణంరాజు తెలిపారు. కాలువల పక్కన ఆక్రమణలను ఉండి, పాముల పర్రు లలో చేపట్టడం జరిగింది. ఉండి, చెరుకువాడ ఆక్రమణలు, ఆకివీడు ఐ భీమవరం రోడ్డు పక్కన కాలువలను 80 శాతం పూడ్చేశారు. అవన్నీ తొలగించాం.

కాలువల ఆక్రమణలను తొలగించాలని చట్టాల్లో ఉన్నప్పటికీ, మంత్రి నారాయణ పేర్కొనడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఉండి నియోజకవర్గంలో కాలువల ఆక్రమణలను తొలగించడానికి ప్రభుత్వం సహకారం అందించిందన్నారు.

కాలువల ఆక్రమణలో ఇల్లు కోల్పోయిన వారికి ఇప్పటికే కొంతమందికి ప్లాట్లు ఇచ్చారని, ఇవ్వని వారికి ప్లాట్లను అందజేస్తామన్నారు. డ్రైనేజీ, పంట కాలువ, మురికి కాలువను హుండీలో ఆక్రమించారన్నారు.

కాలువలను ఆక్రమించే కాంక్రీట్ వాల్ నిర్మించారని, దీంతో 500 ఎకరాలకు నీళ్లు అందడం లేదన్నారు. గత పది ఏళ్లుగా ఇలాగే జరుగుతోందని, దాన్ని తొలగించడం జరిగిందన్నారు.పూర్తిస్థాయి ప్రవాహం వస్తే ఇల్లు మునిగిపోతాయన్నారు. కాలువలను బ్రిటిష్ అధికారులు భవిష్యత్ తరాల కోసం డిజైన్ చేశారన్నారు.

చాలాచోట్ల కాలువలు అక్రమన లకు గురికావడం వల్ల ముంపుకు గురికావాల్సి వస్తుం దన్నారు. ఇప్పటికే ఉండి నియోజకవర్గంలో కాలువలు, డ్రైన్లలో పూడిక తీయడం జరుగుతోందన్నారు.

డ్రైన్లలో పూడిక తీస్తామని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు. అది కూడా అవసరమైతే తప్పనిసరి పరిస్థితుల్లో మేమే చేపడుతామని తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసినప్పుడు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్తానని వెల్లడించారు.

### డిసెంబర్ నాటికి కాలువలు, డ్రైన్ల ఆక్రమణలను తొలగిస్తాం

ఈ ఏడాది డిసెంబర్ నాటికి కాలువలు, డ్రైన్ల ఆక్రమణలను తొలగిస్తామని రఘు రామ కృష్ణంరాజు స్పష్టం చేశారు. ఆక్రమణల తొలగింపుపై చర్యలు తీసుకుంటామని ప్రకటించిన మంత్రి నారాయణ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మీడియా ముఖంగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు.

ఆకివీడు, భీమవరంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, భీమవరంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల ఉండి నియోజకవర్గంలోని 4 మండలాలలో మూడు మండలాలకు అందుబాటులో ఉంటుందన్నారు.

ఆకివీడులో మూడు డయాలసిస్ యంత్రాల ఏర్పాటు ద్వారా మరో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు డోనర్లు ఉన్నారని, ఐఎంఏ అధికారులు ఆపరేషన్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

ఉండి నియోజకవర్గం కేంద్రంలో 16 పీహెచ్సీ కేంద్రాలు నిర్మాణ దశ నుంచి నిర్మాణ దశను పూర్తి చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా పీహెచ్సీ కేంద్రాలను నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు, ఒకవేళ లక్ష, లక్షన్నర రూపాయలు తక్కువ అయితే స్థానికులే వాటిని సమకూర్చి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రెడీ అయ్యారన్నారు.

పాలకోడేరు, ఉండి, ఆకివీడు, కాళ్ళ పిహెచ్సి కేంద్రాలలో అన్ని మందులు ఉన్నాయన్నారు. రోడ్డు పక్కనే ఉన్న మొదలను తొలగించేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. పరిమళ మంచినీటి పైప్లైన్ త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 17, సెప్టెంబర్ 2024

## వరద బాధితులకు ఎమ్మెల్యే సౌమ్య వస్తువుల పంపిణీ

**నందిగామ టౌన్,మహానాడు:** నందిగామ పట్టణం 16వ వార్డు పాత బైపాస్ గ్యాస్ కంపెనీ రోడ్డు నందు నందిగామ మాజీ సైనికులు వరద బాధితుల సహాయార్థం 60 మందికి నిత్యవసర సరుకులు, దుస్తులు మరియు పిల్లలకు పౌష్టికాహార బిస్కెట్లను ఇచ్చుటకు ముందుకు రాగా సోమవారం నాడు శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య గారు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి బాధితులకు సరుకులు దుస్తులు మరియు పౌష్టికాహారం బిస్కెట్లను అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మానవసేవయే- మాధవసేవని ప్రకృతి వైపరీత్యంతో కొన్ని దశాబ్దాలుగా ఎన్నడు చూడని ఎదుర్కొని విపత్తును ఎదుర్కోవడం జరిగింది. ఇటువంటి సమయంలో వరద



బాధితులకు సహాయం చేయడానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందిస్తున్నాను. ఇటువంటి ఆపత్కర పరిస్థితులలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఎవరికి తోచిన విధంగా వారు వరద బాధితులకు సహాయం చేయాలని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు.




ఈరోజు నారా లోకేష్‌ని కలిసిన హీరో శివాజీ!



తెలంగాణ సీఎం సహాయ నిధికి మెగా హీరో సాయిధరమ్ తేజ్ రూ.10 లక్షలు, కమిడియన్ అలీ రూ.3 లక్షలు, హీరో విశ్వక్ సేన్ రూ.10 లక్షలు విరాళం.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్కులు అందించిన నటులు.



జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25లక్షలు విరాళం అందజేసిన మాజీ ఎంపీ రాజమోహన్ రెడ్డి

## నిమజ్జనం ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, మహానాడు:** నిమమజ్జనం ఏర్పాట్లు, పర్యవేక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షిస్తున్నారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 733 సీసీ కెమెరాలతో నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్టు సీఎం కు సీపీ తెలిపారు. ట్యాంక్ బండ్ తో పాటు ప్రధాన మండ పాలు, చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సీఎం సూచించారు. పర్యవేక్షణతో పాటు ప్రతీ గంటకు ఒకసారి సిబ్బందికి కమాండ్ కంట్రోల్ నుంచి సూచనలు ఇచ్చి అలెర్ట్ చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని, బ్లైండ్ స్పాట్స్, హాట్ స్పాట్స్ లకు సంబంధించి రికార్డు మెయింటెన్ చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశించారు.







### దాతలు పెద్దఎత్తున ముందుకు రావడం

## అభినందనీయం

- మంత్రి లోకేష్

**అమరావతి,మహానాడు:** వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు పెద్దఎత్తున ముందుకు రావడం అభినందనీయమని మంత్రి నారా లోకేష్ అన్నారు. వరద బాధితుల సహాయార్థం ప్రీయూనిక్ సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్ చిగురుపాటి రూ.15 లక్షలు, ప్రఖ్యాత గుండె వైద్య నిపుణులు ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే రూ.10 లక్షల విరాళాన్ని మంత్రి లోకేష్ కు అందజేశారు. బాధితులను ఆదుకునేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

### భారతీయ సంస్కృతి సంప్రదాయాలు

## ప్రపంచానికే ఆదర్శం

- పెమ్మసాని ఫౌండేషన్ అధినేత పెమ్మసాని రవి

**విజయవాడ, మహానాడు:** భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శనీయమని పెమ్మసాని ఫౌండషన్ అధినేత, టీడీపీ యువనాయకుడు పెమ్మ సాని రవి అన్నారు. శ్రీనివాసరావుతోటలో జరుగుతున్న వినాయచవితి మహెూత్స వాల్లో అయన సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగాఉత్సవ కమిటీ, పొన్నూరుకి చెందిన అయోధ్య సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన కోలాట నృత్యాలను, భరత నాట్యం ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా పెమ్మసాని రవి మాట్లాడుతూ ప్రతీ ఏటా వినాయకచవితి వేడుకలు ఘనంగా జరుగుతుండటం ఎంతో ముదావాహం అన్నారు. ప్రజల్లో, ప్రధానంగా యువతలో భక్తిభావం పెరగటం ద్వారా మరింత ఆరోగ్యకరమైన సమాజాన్ని సాధించుకోవచ్చన్నారు. అనంతరం టీచర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అద్భుతంగా కోలాటం వేసిన చిన్నారులను పెమ్మసాని రవి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, ఐరా ఫౌండేషన్ కసుకుర్తి అరుణ, రావిపాటి సాయి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 40వ డివిజన్ బ్యాంక్ కాలనీ నందు మాజీ కార్పొరేటర్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి అలుగుండ్ల సుబ్బారెడ్డి గారి ఆధ్వర్యంలో వరద భాదితులకు దుప్పట్లు పంపిణి చేసిన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్. , కూటమి నాయకులు దుర్భసుల హుస్సేన్, బూర కనకారావు, గంగవరపు సురేష్, కొనికి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.**



### తెలంగాణ అస్థిత్వంతో పెట్టుకుంటే

## రాజకీయ సమాధే

- తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించటంపై కేటీఆర్ ఆగ్రహం
- కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకాలకు పిలుపు
- బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహం గాంధీ భవనకు తరలిస్తాం.
- ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి ఆత్మను తాకట్టు పెట్టాడు



**హైదరాబాద్,మహానాడు:** రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టటంపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అంటూ మండిపడ్డారు.

కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి చర్యకు నిరసనగా మంగళవారం రోజున రాష్ట్రంలోని అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యను ఎక్కడికక్కడ పార్టీ శ్రేణులతో సహా తెలంగాణ వాదులంతా వ్యతిరేకిస్తూ నిరసన తెలపాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టుకోవాలనుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని...కానీ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. తెలంగాణ సచివాలయం, అమర జ్యోతి మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని కేసీఆర్ 2023 జులైలోనే ఈ స్థలాన్ని ఎంపిక చేశారని కేటీఆర్ గుర్తు చేశారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుసంస్కారంతో తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని ఆ స్థలంలో ఏర్పాటు చేసిందన్నారు. కాంగ్రెస్ చర్య ప్రతి తెలంగాణ వ్యక్తి మనసును గాయపర్చేలా ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు తరలిస్తామని తేల్చి చెప్పారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఢిల్లీకి బానిసత్వం చేస్తారని తాము ముందునుంచే చెప్పామని కేటీఆర్ గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సరిగ్గా ఇప్పుడు అదే పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తితత్వంతో పెట్టుకున్న వాళ్లెవరు రాజకీయంగా బతికి బట్టకట్టలేదని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు. ప్రాంతం వాడే మన అస్తిత్వతాన్ని దెబ్బ తీస్తుంటే కచ్చితంగా తెలంగాణ ప్రజలు వారికి రాజకీయంగా సమాధి తవ్వటం ఖాయమని చెప్పారు.

### ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా

## సీట్ల జాబితా విడుదల

**అమరావతి,మహానాడు:** ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్ల జాబితాను విడుదల చేశారు. మొదటి విడతలో కౌన్సిలింగ్లో 3612 సీట్లు కేటాయించగా అందులో 3507 భర్తీ చేశారు. సీట్లు పొందిన వారు ఈనెల 19 మధ్యాహ్నం 3 గంటల్లోగా కళాశాలల్లో చేరాలని అధికారులు తెలిపారు.




రాష్ట్రంలోని 35 వైద్య కళాశాలల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్లను కేటాయించారు. ఇందుకు సంబంధించిన జాబితాను విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆదివారం విడుదల చేసింది.

అన్ని కళాశాలల్లో కలిపి మొత్తం 3879 సీట్లు ఉన్నాయి. వీటిలో 267 సీట్లు ప్రత్యేక కేటగిరీ కోటాకు సంబంధించినవి. ఆయా విభాగాల నుంచి ప్రాధాన్యత క్రమం వచ్చాక ఈ సీట్లను కేటాయిస్తారు.

ఇవి కాకుండా మిగిలిన 3612 సీట్లను మొదటి విడతలో భాగంగా కౌన్సిలింగ్లో ఉంచారు. వీటిలో 3507 సీట్లను భర్తీ చేస్తూ కళాశాలల వారీగా విద్యార్థులకు కేటాయిస్తూ జాబితాను విడుదల చేశారు. మిగిలిన 105 సీట్లలో 102 మైనార్టీ కేటగిరీ, 3 స్పోర్ట్స్ అండ్ గైడ్స్ కోటాకు సంబంధించినవి ఉన్నాయి.

రెండో దశ కౌన్సిలింగ్లో భాగంగా ప్రత్యేక, మైనార్టీ, స్పోర్ట్స్ కేటగిరీకి సంబంధించిన సీట్లను భర్తీ చేయనున్నారు. మొదటి విడతలో సీట్లు పొందిన 3507మంది విద్యార్థులు ఈనెల 19 మధ్యాహ్నం 3గంటల్లోగా వారికి కేటాయించిన కళాశాలలకు వెళ్లి చేరాలని అధికారులు తెలిపారు. వారికి అక్టోబర్ 1 నుంచి ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 17, సెప్టెంబర్ 2024

# మొహమ్మద్ ప్రవక్త మార్గం ఆచరణీయం

◆ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, మహానాడు:** అల్లాకు ఇష్టమయిన చివరి ప్రవక్త ముహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా శాంతి ర్యాలీలో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మధవి తెలిపారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గం మొహిద్దిన్ పాలెం లోని దర్గా వద్ద నుండి ప్రారంభమయిన శాంతి ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనం తరం ఆర్టీసీ కాలనీ వల్ల గల కడప దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మానవాళిని శాంతి మార్గంలో నడిపించటానికి ఎనలేని కృషి చేసి, మానవుడు జీవితం ఎలా గడపాలో నేర్పిన మహెూన్నతుడు ముహమ్మద్ ప్రవక్త అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు నగర ప్రజలకు, ముస్లిం సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే ఈద్ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలిపారు. నల్ల చెరువు మెయిన్ రోడ్డు ముస్లిం మదరసా వద్ద వ్యాపార సముదాయాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు.

# నేటి నుంచి టీడీపీ 'ప్రజా వేదిక' పునఃప్రారంభం

**మంగళగిరి, మహానాడు:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో "ప్రజా వేదిక" కార్యక్రమం మంగళవారం నుంచి పునఃప్రారంభం కానుంది.

తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుశారం పునఃప్రారంభిస్తారు. ఎన్టీఆర్ భవన్ లో ఈ కింది తేదీల్లో ఆయా మంత్రులు, ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటారు. ప్రజల వద్ద నుంచి వారు అర్జీలు స్వీకరిస్తారు.

17.09.2024 – శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య (ఎమ్మెల్యే), వేపాడ చిరంజీవి గారు (ఎమ్మెల్సీ)

18.09.2024 – నక్కా ఆనందబాబు (ఎమ్మెల్యే), మొహమ్మద్ నజీర్ అహ్మద్ (ఎమ్మెల్యే)

19.09.2024 – రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, బూర్ల రామాంజినేయులు(ఎమ్మెల్యే)



రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు పెద్దఎత్తున ముందుకు వస్తున్నారు. మోల్డ్ టెక్ ప్యాకేజింగ్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఆదివిష్ణు సందీప్ వరద బాధితుల సహాయార్థం రూ. 25 లక్షల చెక్కును మంత్రి లోకేష్ కు అందజేశారు. వరద బాధితుల కోసం పెద్దఎత్తున స్పందిస్తున్న పారిశ్రామికవేత్తలకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.



వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి మెగాస్టార్ చిరంజీవి రూ. 50 లక్షలు విరాళంగా అందజేశారు. అలాగే, రామ్ చరణ్ తరఫున మరో రూ. 50 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు.

# కనుమూరి రాజ్యలక్ష్మికి రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు

**నరసరావుపేట, మహానాడు:** ప్రముఖ సాహితీవేత్త ఆర్వీఆర్ కాలేజీ అధ్యాపకు రాలు, ప్రధానోపాధ్యాయిని, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, శ్రీ శ్రీ కళా వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మి కి శనివారం విఆర్ రావు సిద్ధార్థ కళాశాల, విజయవాడలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రాస్పరిటీస్ ఎడ్యుకేషన్ అసోసియేషన్(ఏపీఎంపీఏ) వారి నిర్వహణలో, ఏపీఎంపీఏ అధ్యక్షుడు




డాక్టర్ బి.రమేష్ ఆధ్వర్యంలో శ్రీ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతిని పురస్కరించు కొని ఉత్తమ అధ్యాపకులకు 2023-24 సంవత్సరానికి రాష్ట్ర స్థాయి బెస్ట్ టీచర్ ఎడ్యుకేటర్ ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పరీక్షా నిర్వహణ డైరెక్టర్ డి.దేవేందర్ రెడ్డి, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, డీన్ ఫ్యాకల్టీ ఎడ్యుకేషన్ ఇన్ నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ స్వరూప, కృష్ణ యూనివర్సిటీ ఎస్వీఎమ్హెచ్ కళాశాల ప్రిన్సిపాల్ వి.వి.శైలజ, ఆర్వీ ఆర్ ఆర్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ఎం.రవి కుమార్, వైవీరావు సిద్ధార్థ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ శేష శ్రీ, గవర్నమెంట్ డైట్ కాలేజీ విశ్రాంత ప్రిన్సిపాల్ ఎంవీజి ఆంజనేయులు, వివిధ విద్యా సంస్థల అధినేతలు, వివిధ విభాగాల అధ్యాపకులు, ఎడ్యుకేషనల్ స్కాలర్స్ పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ అధ్యాపక అవార్డ్ అందుకున్న సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ ఎంపీ శ్రీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కనుమూరి రాజ్యలక్ష్మి ని అభినందించారు.



# విద్యాలయాల ప్రక్షాళన

◆ మంత్రి నారా లోకేష్

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో గత 5 ఏళ్లుగా రాజకీయ పునరావాస కేంద్రా లుగా మారిన విశ్వవిద్యాలయాలను సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయిం చామని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో భాగంగా రాజకీయాలకు అతీతంగా విద్యారంగ నిపుణులను వీసీలుగా నియమించేందుకు నోటిఫికేషన్ ఇచ్చాం... పరిశోధనపై దృష్టి సారించి, ర్యాంకింగ్స్ మెరుగుపర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం... రాష్ట్రంలోని వర్శిటీలను జాతీయ, అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దాలన్న సంకల్పం కలిగిన ఆచార్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఈ నెల 28వ తేదీ గడువుగా పెట్టామని ఆయన పేర్కొన్నారు.



సత్తెనపల్లి పట్టణం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా గల నూతనంగా నిర్మిస్తున్న మస్జీద్ ఏ ఆక్స బంగ్లా శంకుస్థాపన మహెూత్సవంలో పాల్గొని శంకుస్థాపన చేసిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ.



ఆంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఐదోవర్ధంతి సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలో మొల్లమాంబ, ఆదరణ వృద్ధాశ్రమాల్లో దుప్పట్లు పంపిణీ, అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ.



# జిత్వానీ కేసులో సజ్జలను అరెస్టు చేయాల్సిందే

**ముగ్గురు ఐపిఎస్‌ల భార్యలు జత్వాని కి అండగా నిలవాలి**

**మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ డిమాండ్**

**గుంటూరు,మహానాడు:**
సజ్జల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఘటనలో సజ్జలను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రశ్నించారు. సజ్జల ఆధ్వ ర్యంలో మాత్రమే మేము చెప్పాల్సి వచ్చిందని మీడియా ముఖంగా, ముగ్గురు ఐపీఎస్‌లు తెలపాలని డిమాండ్ చేశారు.

ఐపిఎస్ అధికారులుగా వుంటూ ఇలాచేయడంకంటే వైసీపీ పార్టీ కార్యా లయానికి సెక్యూరిటీ గార్డ్ మాదిరి పనిచేయండని హితవుపలికారు. ముగ్గురు ఐ పి ఎస్ అధికారులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ విధులనుంచి తీసివేయాలని, అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం జత్వాని సినీనటి వ్యవహారంలో చట్టవ్యతిరేకమైన కార్య క్రమాలకు పాల్పడిన ఐపిఎస్‌లను సస్పెండ్ చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. మహిళల పట్ల నీచంగా వ్యవహరించి ఐపి ఎస్ వ్యవస్థ తలదించుకునే పరిస్థితి కల్పించిన వారు రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఐ పి ఎస్ వ్యవస్థపై గౌరవం పెరగాలంటే, వ్యవస్థ నుంచి తప్పుకోవాలని వారి ఇంటి మహిళలు కూడా చెప్పాలని హితవు పలికారు.

ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ఐపిఎస్‌ల భార్యలు, బాధిత మహిళ జత్వానికి అండగా నిలిచి మీడియా ముఖంగా సంఘీభావం తెలపాలని సూచిం చారు. చిత్తూరు జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణలు పై ఎమ్మెల్యే ను టీడీపీ అధినేత చంద్రబాబు బహిష్కరణ చేసిన సంగతి గుర్తు చేశారు.



# మీలాదున్ నబి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, మహానాడు:**
వినుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయం లో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో మీలాదుల్ నబి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

ముఖ్యఅతిథిగా మాజీ శాసన సభ్యుడు మక్కెన మల్లికార్జున రావు హాజరై మాట్లాడుతూ మానవులంతా ఒకటేనని ప్రతి ఒక్కరూ పరస్పరం ప్రేమ భావం, శాంతి భావన కలిగి ఉండాలని ప్రవక్త మహమ్మద్ బోధించారని అన్నారు. స్త్రీలను గౌరవించాలని, స్త్రీల హక్కుల కోసం అందరూ పాటుపడాలని ప్రవక్త బోధించారని చెబుతూ వ్యభిచారం, మద్యపానం తదితర దురలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. పేద, ధనిక వ్యత్యాసాలు.. కుల, మత వ్యత్యాసాలు వీడి మానవులు సోదరుల వలే కలిసిమెలగాలన్న ప్రవక్త బోధ సర్వమానవాళికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పఠాన్ షమీంఖాన్, పార్టీ నాయకులు సౌధగర్ జానీ భాష, షేక్ ఖాసిం, దస్తగిరి, చికెన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్స్ వ్యాపారి హత్య

**బాపట్ల, మహానాడు:** బాపట్లలో ఫైనాన్స్ వ్యాపారి హత్యకు గురయ్యాడు. రాజమండ్రి కి చెందిన వ్యక్తి బాపట్ల సూర్యలంక సముద్ర తీర ప్రాంతవాసులకు వారం వారం ఫైనాన్స్ ఇస్తుండేవాడు. ప్రతి సోమవారం బాపట్ల సూర్యలంక తీరం



వద్ద ఉన్న షాపుల్లో డబ్బులు కలెక్షన్ చేసుకోవడానికి వస్తుంటాడు. ఎప్పటిలానే సోమవారం కూడా ఇక్కడకు వచ్చాడు. అయితే, గుర్తుతెలియని వ్యక్తులు డబ్బులు ఇస్తానని చెప్పి ఎదురుగా ఉన్న పొదల్లోకి తీసుకువెళ్ళారు. అక్కడ అతనితో ఘర్షణపడి మెడ మీద కత్తితో పొడిచి పరారయ్యారు. తీవ్ర గాయాలకు గురైన ఆ ఫైనాన్స్ వ్యాపారి కర్చీఫ్ మెడకు చుట్టుకుని అక్కడ నుంచి సూర్యలంక అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ రోడ్డుపై వచ్చి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నిత్యావసర సరుకుల పంపిణీ

**కొల్లూరు, మహానాడు:** వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం చింతల్లంక గ్రామంలో ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



కార్యక్రమం జరిగింది.
అరవింద వారధి సృష్టికర్త వేమూరి లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి మనుమడు వేమూరి అరవింద్ వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 17, సెప్టెంబర్ 2024

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో

# రాచరికపు పోకడల రద్దుకు శ్రీకారం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా
- పారదర్శకతతో కూడిన మర్యాద పూర్వక సేవలే లక్ష్యం



**అమరావతి,మహానాడు:**

రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల ద్వారా ప్రజలకు మరింత స్నేహ, మర్యాద పూర్వక వాతావరణం కల్పించడమే తమ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్నారు. విజయవాడ గుణదల సబ్ రిజిస్టార్ కార్యాలయంలో సోమవారం సబ్ రిజిస్టార్ ప్రత్యేక పోడియం తొలగించే కార్యక్రమానికి సిసోడియా ముఖ్యఅతిథిగా హాజర య్యారు. స్వయంగా పోడియం తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో సిసోడియా మాట్లా డుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజాసేవకులే అనే భావన ప్రజలలో కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయా లలో రిజిస్టార్ పోడియం చూస్తే ప్రజలకు మనం కోర్టులో ఉన్నామనే భావన కలగకుండా ఉండేందుకే ఇటువంటి మార్పులు తీసుకు వస్తున్నామన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వ కాలం నాటి రాచరిక పోకడలు కొన్ని ప్రభుత్వ కార్యాలయాలలో నేటికీ కొనసాగుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితులు ప్రజల మనోభావాలలో కొంత అభద్రత, భయాందోళన వాతావరణాన్ని కల్పించే అవకాశం ఉందన్నారు. ఉద్యోగులు, అధికారుల సమానత్వంతో క్రయ విక్రయదారులు మర్యాదపూర్వకమైన సేవలను పొందగలుగు తున్నామనే భావన కల్పించగలుగుతామన్నారు.

ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని కల్పిస్తున్న క్రయవిక్ర యదారులను ఎంతో మర్యాదపూర్వకంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గత రాచరిక పోకడలకు స్వస్తి పలికేందుకు రిజిస్టార్, సబ్ రిజిస్టార్ల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆసనాలు, పోడియంలను తొలగించి ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో మాదిరి అదే తరహా సౌకర్యాలను రిజిస్టార్ కార్యాలయాలలో కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

ఈ ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నా మని, ఫలితంగా క్రయవిక్రయదారులు మంచి వాతావర ణంలో సేవలను పొందగలుగుతారన్నారు. అత్యంత పారదర్శ కతను పాటించేలా అన్ని చర్యలను తీసుకుంటున్నామన్నారు.

స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో రాచరిక పోకడలకు స్వస్తి పలికి సాధారణ, స్నేహపూర్వక వాతావరణం కల్పించాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశమన్నారు. ఇటువంటి సంస్కరణలు ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా నిలుస్తాయన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వమని అధికారులు ప్రజాసేవకులే అన్న భావన కల్పించగలుగుతామన్నారు. నిస్వార్థమైన సేవలం దించి ప్రజల నుండి మన్ననలను పొందేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని గద్దె రామ్మోహన్ కోరారు.

కార్యక్రమంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ కమీష నర్ శేషగిరి బాబు, విజయవాడ డిఐజి రవీంద్రనాథ్, ఎన్టీఆర్ జిల్లా రిజిస్ట్రార్ వివిఎస్ఆర్ ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ (ఆడిట్) కె రామారావు, గుణదల సబ్ రిజిస్టార్లు కే.ప్రసాదరావు, ఎం. కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త

- కాకినాడ శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ,మహానాడు:**

ప్రపంచంలో శాంతిపూర్వక మానవ సమాజాన్ని నెల కొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.

మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా కాకినాడ నగరంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో వనమాడి కొండబాబు పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ముందుగా మత గురువు ఇమామ్‌కు సాలువ వేసి సత్కరించారు.

# జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు

- జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తాం
- జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి
- రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవిత



**పుట్టపర్తి,మహానాడు:**

జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. సోమవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తి లోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో (APUWJ) జర్నలిస్ట్‌ల



సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలని తెలిపారు, ప్రజాస్వామ్యవస్థలో పత్రిక రంగానికి నాలుగో స్తంభాన్నిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు త్వరలో అక్రిడేషన్ కార్డుల , హెల్త్ కార్డులు సంబంధించి సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రితో, డైరెక్టర్ తో, ఆరోగ్యశ్రీ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్రంలో 12,000 మంది జర్నలిస్టులో ఉన్నారని వారికి కుటుంబ సభ్యులకి అందరికీ హెల్త్ కార్డులు పంపిణీకి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. పత్రికా రంగం జవాబు దారి తనంతో ఉండాలని తెలిపారు ప్రతికూల వార్తలు రాసేటప్పుడు ఆలోచించి రాయాలని తెలిపారు, లేని పోని వార్తలు రాసి ప్రజలను కన్ఫ్యూజన్ చేయకండి. నాలుగేళ్లలో 25 శాతం పనులు కూడా చేయకపోగా,16 శాతం బిల్లులు మాత్రమే చెల్లించిన జగన్ మోహన రెడ్డి మెడికల్ కాలేజీలో నిర్మాణంలో ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని పేర్కొన్నారు.

ఏపీలో 17 మెడికల్ కళాశాల నిర్మాణం చేస్తానని ఆర్భాటం చేసిన జగన్ వాటిపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించారు. ఫేస్ 2 కింద ఐదు మెడికల్ కాలేజీలో మదనపల్లి, ఆదోని, మార్కాపురం, పులివెందుల, పాడేరులో వైద్య కళాశాలలో ప్రారంభించి ఒక్కొక్క కళాశాలలో 150 సీట్లు చొప్పున 750 సీట్లు అదనంగా వైద్య శాఖ కసరత్తు చేసింది.

జాతీయ వైద్య కమిషన్ బృందం గత నెల జూన్ 24వ తేదీన మెడికల్ కళాశాలల పనులు తనిఖీ చేసి అసంతృప్తి వ్యక్తంచేసింది. ఆసుపత్రుల పనులు పూర్తయి అయినప్పటికీ మెడికల్ కళాశాల పనులు పెండింగ్ ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో పాడేరు మెడికల్ కళాశాలకు లెటర్ ఆఫ్ పర్మిషన్ మంజూరు చేసింది. గత ప్రభుత్వం నిధులకు గండి కొట్టిందని తెలిపారు. బోధన సిబ్బంది నియామకాలు కూడా చేపట్టలేదు. పులివెందులలోని మెడికల్ కళాశాలలో సిబ్బంది కొరత ఉన్నదని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జన్మదినోత్సవ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవిత మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి వ్యక్తికి అందేలా జర్నలిస్టులు ప్రచారంచేయాలి. ప్రభుత్వం చేస్తున్నఅభివృద్ధిని తెలియజేయ డంతోపాటు పాలనలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని కూడా ప్రభుత్వానికి తెలియజేయవలసిన బాధ్యత ఉంది.

గత ప్రభుత్వంలో పలుచోట్ల జర్నలిస్టులపై జరిగిన దాడులు బాధాకరం. ఈ ప్రభుత్వంలో జర్నలిస్టులకు అన్ని విధాల రక్షణ కల్పించే బాధ్యత తీసుకుంటాం. జర్నలిస్టుల వెల్ఫేర్ ఫండ్ కోసం 100,116 రూపాయలు ప్రకటించిన మంత్రి సవితమ్మ గారు అదే విధంగా ,గత నెల క్రితం TV 5 కెమెరా మ్యాన్ చంద్ర శేఖర్ హార్ట్ స్ట్రోక్ తో చనిపోగా ఆ కుటుంబాన్నీ ఆదుకుంటామని, ఆ కుటుంబానికి 1,00,000 రూపాయలు అందచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే MS రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

# కష్టకాలంలో పార్టీ వెన్నంటే ఉన్న వ్యక్తులు పిల్లి దంపతులు

- కూటమి ఐక్యతను దెబ్బతీసేందుకు కొన్ని శక్తులు పనిచేస్తున్నాయి
- మంత్రి వాసంశెట్టి సుభాష్



**కాకినాడ రూరల్,మహానాడు:**

పార్టీ కష్ట కాలంలో కూడా ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుని నిత్యం ప్రజల్లో ఉంటూ తెలుగుదేశం పార్టీ వెన్నంటే "పిల్లి" దంపతులు వున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్,వైద్య బీమా సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ వలసపాకల లోని నియోజక కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి నివాసంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యి పిల్లి దంపతుల ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ పాత్రికేయులతో మాట్లా డుతూ... ప్రతి కుటుంబంలో గొడవలు ఉన్నట్టే నియోజవర్గంలో కూడా చిన్నచిన్న సమస్యలు ఉంటాయని అవి తమ దృష్టికి వచ్చాయని, ఆయా సమస్యలను వెనువెంటనే పరిస్కారం చేసే దిశగా పిల్లి దంపతులను కలవడం జరిగిందన్నారు.

తెలుగుదేశం, జనసేన ఐక్యతను విడదీసే విధంగా కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అందరు ఒకే పడవలో కలిసి ప్రయాణం చేసే విధంగా కృషి చేస్తున్నామని త్వరలోనే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలవడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లా డుతూ... కూటమి ఐక్యతను దెబ్బతిసే విధంగా కొంత మంది ప్రత్యర్థులు ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, తమకు గాని స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ కి గాని ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేవన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడెల శివప్రసాద్ జీవితం ఎందరికో ఆదర్శప్రాయం

- తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



**గొల్లపూడి,మహానాడు:**

4 దశాబ్దాల రాజకీయ జీవితంలో డాక్టర్‌గా, హెూమ్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, వైద్య, పౌరసరఫరాల మంత్రిగా, స్పీకర్‌గా పదవులుకే కోడెల శివప్రసాద్ వన్నెతెచ్చార. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు.

సోమవారం గొల్లపూడి కార్యాలయంలో ఆయన వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక నేతలతో కలిసి కోడెల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నలభై సంవత్సరాల తెలుగుదేశం పార్టీ రాజకీయ ప్రస్థానంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చి ఫ్యాక్షన్ కక్షలతో ఉన్న పల్నాడులో డాక్టర్ కోడెల శివ ప్రసాద్ రావు గారు అభివృద్ధికి బాటలు వేశారన్నారు. పల్నాడు ప్రాంతంలో అతి తక్కువ ఖర్చు తో రూపాయి తీసుకోని పేదవాళ్లకు వైద్యం అందించి రూపాయి డాక్టర్ గా అందరి హృదయాల్లో పేరు తెచ్చుకున్నారన్నారు. కోడెల శివ ప్రసాద్ రావు గారు 1983, 85, 89, 94 మరియు 2014 నరసరావుపేట నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించి ఐదుసార్లు శాసనసభ్యులుగా గెలుపొంది ఎన్టీ రామారావు క్యాబినెట్ లో హెూం మంత్రిగా, చంద్రబాబు నాయుడు గారి క్యాబినెట్లో పని చేశారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా, సివిల్ సప్లై శాఖ మంత్రి గా, ఇరిగేషన్ శాఖ మంత్రిగా కీలకమైన పదవుల్లో పని చేశారు అని గుర్తు చేశారు.

నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు స్పీకర్‌గా ఆయన పాత్ర మరువలేనిది. 37 సంవత్సరాలు నిబద్ధతతో నిజాయితీగా రాజకీయాలు చేశారన్నారు. కావాలనే దురుద్దేశ పూర్వకంగా అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పుడు కేసులు పెట్టి తప్పుడు ఆరోపణలు చేసి ఆయనను మానసికంగా ఇబ్బంది పెట్టి మన మధ్య లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో ఏ మూలన కార్య కర్తకు సమస్య వచ్చినా ఆయన ముందుండి పరిష్కరించే వారన్నారు.

ఏదైతే ఎన్టీ రామారావు ఆశయాన్ని చంద్రబాబు నాయకత్వంలో బసవతారకం ఆస్పత్రిని కట్టించి దేశ, విదేశాల నుంచి డాక్టర్లను తీసుకువచ్చి పేదవాడికి వైద్యం అందించేలా కృషి చేశారన్నారు. కోటప్పకొండ అనగానే డాక్టర్ కోడెల శివప్రసాద్ గుర్తుకు వస్తారన్నారు. నియోజకవర్గంలో స్మశాన వాటికలను అభివృద్ధి పరిచారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మహిళా పార్లమెంట్ పవిత్ర సంఘంలో ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విజయవంతం చేసే దిశగా కృషి చేశారన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను పెద్ద ఎత్తున నిర్మించే క్రమంలో ఆయన పాత్ర కీలకమని గుర్తు చేశారు.

# ఐపీఎస్ అధికారులకు జత్వాని కేసు ఒక గుణపాఠం

- ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పరువును ఈ కేసు దారుణంగా దెబ్బతీసింది
- పోలీస్ అధికారులకు కళ్ళు తెరిపించే ఘటన






చట్టాన్ని రక్షించవలసిన వారే.. చట్టాన్ని ధిక్కరిస్తే ప్రజలను ఎవరూ కాపాడలేరన్న విషయాన్ని కాదంబరి జత్వాన్ని కేసు రుజువు చేసింది. రాజ్యాంగ హక్కులను, చట్ట హక్కులను కాల రాసి విధి నిర్వహణ లోపానికి పాల్పడే అధికారులకు ఇది కనువిప్పు కలిగించే సంఘటన.

పాలకులకు ఊడిగం చేస్తూ.. రాజకీయ నాయకులతో కలిసి రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన, చట్ట హక్కుల ఉల్లం ఘనకు పాల్పడే కొంతమంది ఐపీఎస్ అధికారులకు జత్వాని కేసు ఒక గుణపాఠం. అధికారంలో ఉన్న వారికి తొత్తులుగా మారి.. తాము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని అహం కారంతో, రాజకీయ నాయకులతో మిలాఖతై మాఫియాగా మారిన కొందరు పోలీస్ అధికారులకు కళ్ళు తెరిపించే ఘటన.

కాదంబరీ జత్వానీ కేసులో డీజీ స్థాయి అధికారులను సైతం ఉపేక్షించకుండా చట్ట పరిధిలో.. నిబంధనలకు లోబడి ఐపీఎస్ అధికారులపై కూటమి ప్రభుత్వం వేటు వేయడాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారు.ప్రజా సంఘాలు పౌర హక్కుల సంఘాలు హర్షిస్తున్నాయి.

నీతి నిజాయితీలు, అంకితభావం, నిబద్ధత కలిగిన ఐపీఎస్ అధికారులను సైతం

అవినీతి పరులుగా, ప్రజా భక్షకులుగా మార్చగల శక్తిమంతుడు జగన్మోహన్ రెడ్డి అని మరోసారి రుజువయింది. ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్ తోనే ప్రభుత్వం ఆగకుండా.. వారిని చట్ట పరిధిలో విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలి.

ఇప్పటికే జత్వాన్ని కేసులో ఎఫ్ఐఆర్ నమోదయింది కాబట్టి తక్షణం పోలీస్ అధికారులను అరెస్టు చేసి విచారణ జరిపించాలి. పాలకుల పట్ల స్వామి భక్తి ప్రదర్శిస్తూ.. రాజకీయ నాయకులతో కలిసి రాజ్యాంగబద్ధ విధి నిర్వహణను మరిచిన కొందరు అధికారుల వల్ల దేశవ్యాప్తంగా ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పరువును ఈ కేసు దారుణంగా దెబ్బతీసింది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పట్ల నమ్మకం కోల్పోయి ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి రావడం సమాజానికి, దేశానికి మంచిది కాదు.

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాదంబరి జత్వాని కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారుల టెక్నికల్ ఎవిడెన్స్ కాల్ డేటా, టవర్ లోకేషన్ల తో పాటు ఇంకా ఇతర అంశాలపై దర్యాప్తు జరిపించాలి. ఈ కేసులో ఐపీఎస్ అధికారులను కీలుబొమ్మలుగా మార్చిన పొలిటికల్ మాఫియా నిజరూపాన్ని బట్టు బయలు చేయడంతో పాటు, ఆనాటి ప్రభుత్వంలోని సూత్రధారులు, పాత్రధారులను అరెస్టు చేసి. చట్టపరంగా విచారణ చేయాలి. సత్వరం శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి.

ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడుతున్న జర్నలిజం విలువలను పెంచేలా సంచలనమైన జత్వాన్ని కేసును ప్రభుత్వం, ప్రజల దృష్టికి తీసుకువచ్చిన మీడియా పాత్ర అభినందనీయం.



- ముప్పాళ్ళ సుబ్బారావు
ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం (APCLA) రాష్ట్ర అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్,
భారత న్యాయవాదుల సంఘం (IAL) గౌరవ అధ్యక్షులు. 9397902903

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 17, సెప్టెంబర్ 2024

## వరద బాధితులకు ఒక్క రూపాయి ఇవ్వని జగన్మోహన్ రెడ్డి

- బాధితులకు కొండంత అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- 9వ డివిజన్లో దుస్తుల పంపిణీలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ,మహానాడు:**
గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హాయంలో అనేకసార్లు తుఫానులు, వరదలు వచ్చాయని ఆ సమయంలో బాధితులను అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఒక్క సారి కూడా పరామర్శించకపోగా, ఒక్క రూపాయి కూడా పరిహారంగా ఇవ్వలేదని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వరదలు వచ్చినప్పుడు బాధితులకు అండగా ఉండటమే కాకుండా రూ.20 వేలు నష్ట పరిహారంగా బాధితులకు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు కృష్ణానది, బుడమేరుకు వరదలు వచ్చినప్పుడు బాధితులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక సార్లు పరామర్శించి వారికి అండగా ఉన్నారని చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్ పటమటలంక అవధూత ఆశ్రమం దగ్గర అనంత్ డైమండ్స్ ఆధ్వర్యంలో వరద బాధితులకు దుప్పట్లు, చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్, అనంత్ డైమండ్స్ అధినేత జాస్తి పద్మ శేఖర్ హాజరై 400 మంది బాధితులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి కాంతిశ్రీ, చెన్నుపాటి గాంధీ, యలమంచిలి దేవేంద్ర, అన్నాభక్తుల బాబి, కడియాల మురళీకృష్ణ, అరసిమెల్లి రమేష్, చిలకలపూడి లక్ష్మీ నరసింహా, మోటపర్తి వరలక్ష్మీ, కడియాల దుర్గా భవానీ తదితరులు పాల్గొన్నారు.

## వరదల వేళ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ సేవలు స్ఫూర్తి దాయకం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా
- సింగ్ నగర్‌లో 2,500 కుటుంబాలకు ఒక్కొక్కటీ రూ.1100 విలువైన వస్త్రాల పంపిణీ

**విజయవాడ, మహానాడు:**
వరద బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ ముందడుగు వేయటం స్ఫూర్తి దాయకమని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవిన్యూ, విపత్తుల నిర్వహణ, భూ పరిపాలన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) ఆర్ పి సిసోడియా అన్నారు. సోమవారం విజయవాడ సింగ్ నగర్ లో అసోసియేషన్ సమకూర్చిన వస్త్రాలను, సిసోడియా వరద బాధితులకు పంపిణీ చేశారు. ఒక్కొక్కటీ రూ.1100 విలువైన వస్త్రాల సంచిని 2,500 కుటుంబాలకు పంపిణీ చేయగా, దానిలో ఒక చీర, లంగా, నైటీ ,లుంగీ, టవల్ అందించారు.

ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ వరద రూపంలో ప్రకృతి ప్రకోపానికి గురైన సాటి మనుషులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఉద్యోగులు ఇప్పటికే 25 లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారని, తాజాగా ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.గోపాల్, జనరల్ సెక్రటరీ ఎం.కృష్ణ ప్రసాద్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు శాఖ విజయవాడ డీఐజీ ఎ.రవీంద్రనాద్, నెల్లూరు డీఐజీ వి. కిరణ్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా రిజిస్ట్రార్ వి. ఎస్. ఆర్. ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్



(మార్కెట్ వాల్యూ అండ్ ఆడిట్) కె. రామారావు, రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. వరదల సమయంలో నిరంతరం సేవలు అందిస్తూ, బాధితులకు అండగా నిలిచిన సిసోడియను శాసన సభ్యుడు బోండా ఉమామహేశ్వర రావు ప్రత్యేకంగా సత్కరించారు. ఉదారత చూపుతూ ఇంత పెద్ద సంఖ్యలో వస్త్రాలను పంపిణీ చేయటం పట్ల సింగ్ నగర్ వాసులు ఆనందం వక్తం చేశారు.

## కోడెల శివప్రసాదరావుకు ఘన నివాళులు

**మంగళగిరి, మహానాడు:**
పల్నాడు ప్రజల ఆత్మ బంధువైన ప్రజా నాయకుడు కోడెల శివప్రసాదరావు వర్ధంతి సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు ఆయన సేవలను కొనియాడారు.

మూడున్నర దశాబ్దాల తన రాజకీయ జీవితంలో పల్నాడు అభివృద్ధి కోసమే ఆయన ప్రతి నిమిషం పనిచేశారని గుర్తు చేసుకున్నారు. ప్రజల సంక్షేమాని పాటుపడటంతో పాటు.. పార్టీకోసం, కార్యకర్తల కోసం అన్ని సందర్భాల్లో అండగా నిలిచిన గొప్పవ్యక్తి అని మెచ్చుకున్నారు. ఆయన సేవలను పల్నాడు







నేతలు ఆదర్శంగా తీసుకుని పల్నాడు అభివృద్ధి కోసం, పల్నాడు ప్రజల క్షేమం కోసం పనిచేయాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అశోక్ బాబు, జంగా కృష్ణమూర్తి, మాజీ శాసన సభ్యుడు కలమట వెంకటరమణ, పార్టీ నేతలు ఏవీ రమణ, ధారపనేని నరేంద్రబాబు, చప్పిడి రాజశేఖర్, దేవినేని శంకర్ నాయుడు, తదితర నేతలు పాల్గొన్నారు.

### వినుకొండలో...

వినుకొండ పట్టణం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పల్నాటి గడ్డపై తిరుగులేని ప్రజానాయకుడు దివంగత కోడెల శివప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి మాజీ శాసన సభ్యుడు మక్కెన మల్లికార్జున రావు, నాయకులు ఘన నివాళులర్పించారు.

### డాక్టర్ కోడెల శివరాం వసతి గృహంలో...

పల్నాడు ప్రాంతానికి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఎప్పటికీ ఆదర్శనీయులని కమ్మ విద్యార్థుల వసతిగృహం నిర్వాహకులు తెలిపారు. సోమవారం నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసన సభాపతి, దివంగత డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఐదో వర్ధంతి సందర్భంగా కోడెల తనయుడు, యువనేత డాక్టర్ కోడెల శివరాం వసతి గృహంలో గల 'పెద్దాయన' డాక్టర్ కోడెల శివప్రసాదరావు, 'అన్న' ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వసతిగృహ నిర్వాహకులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తమ అభిమాన నాయకులకు పూలమాలలు వేసి, జోహార్లు పలుకుతూ ఘనంగా నివాళులు అర్పించారు.

## మంత్రి సత్యకుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**కడప,మహానాడు:**
కడప స్థానిక రిమ్స్ హాస్పిటల్ నందు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ పుట్టినరోజు సందర్భంగా జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవా సమితి ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిమ్స్ సిప్పండెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ.. బిజెపి కార్యకర్తలు సత్య కుమార్‌పై ఉన్న అభిమానంతో ఇంతటి గొప్ప కార్యం చేయడం అందులో నేను భాగస్వామ్యం పొందడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభా బాయ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని మరియు మీ అభిమాన నాయకులు గాని హీరో హీరోయిన్లు జన్మదినాలను సేవా మార్గంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు , ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పి



టల్‌కు బీద పరిస్థితిలో ఉన్న వాళ్ళు వస్తారు కాబట్టి వాళ్లకి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ఊరటను ఇస్తాయని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ హాస్పిటల్ కు వచ్చిన 400 పైగా మందికి అన్నదానం చేశారు.

ఈ కార్యక్రమంలో రిమ్స్ ఆర్.ఎం.ఓ శ్రీనివాసులు, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్, బిజెపి కార్యకర్తలు రాఘవ, అంబిక, బాలకృష్ణ, మరియు సంస్థ సభ్యులు, రిమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ రాజనీతిజ్ఞులు సీతారాం ఏచూరి

- లావు శ్రీకృష్ణదేవరాయలు

**గుంటూరు, మహానాడు:**
భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు ఉండాలని సైద్ధాంతిక సిద్ధాంతాలతో పోరాడిన దేశం గర్వించ దగ్గ గొప్ప రాజనీతిజ్ఞుడు, ప్రజా పోరాట యోధుడు, మార్క్సిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరిని కోల్పోవడం



బాధాకరమని లోక్ సభ సభ్యులు, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) లోక్ సభాపక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో సోమవారం జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రధాన వక్తగా విచ్చేసిన లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగిస్తూ జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో విద్యార్థి యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికై రాజకీయాలలో ప్రవేశించి, అంచెలంచలుగా ఎదిగి తెలుగు వాడైనా సీతారాం ఏచూరి కేరళ, బెంగాల్ రాష్ట్రాలను అధిగమించి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కు జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు ఎన్నిక కావడం గొప్ప విషయం అన్నారు.

వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ భారతదేశంలో లౌకికవాదం, ఫెడరలిజం, ప్రజాస్వామ్య విలువల కోసం ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ పోరాటం సీతారాం ఏచూరి నిర్వహించారన్నారు. కుల,మత, ప్రాంతీయ ఉన్మాదాలకు వ్యతిరేకంగా రాష్ట్రాల హక్కుల కోసం పోరాడిన మహనీయులన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జె.డి.శీలం ప్రసంగిస్తూ సీతారాం ఏచూరితో కలిసి రాజ్య సభలో 11 ఏళ్ళపాటు రాజకీయ, ఆర్థిక, సామాజిక విష యాలపై చర్చించుకునే వారమన్నారు. శాసనమండలి సభ్యుడు కె.యస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ 1977 నుండి 2024 మధ్య భారత రాజకీయాలలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ వామపక్ష పార్టీలు వారి భావజాలాలలో , ఆచరణలో పునరాలోచన చేసుకోవాలని, వామపక్షాల ఐక్యత పెరగాలని కోరారు. సంస్మరణ సభ ప్రారంభంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఒక నిమిషం మౌనం పాటించి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ శాసన సభ్యుడు లింగంశెట్టి ఈశ్వరరావు, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షులుడు సిరిపురపు శ్రీధర్ శర్మ, నేస్తం సహ వ్యవస్థాపకుడు టి.ధనుంజయ రెడ్డి, చరిత్ర సంఘ అధ్యక్షులు ప్రొఫెసర్ శామ్యూల్, ఎల్ఐసి యూనియన్ నేత సురేష్, చావ శివాజీ, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓ.నారాయణరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజా గాయకులు పివి .రమణ సీతారాం ఏచూరి జీవిత విశేషాలపై ఆలపించిన పాట సభికులను ఆలోచింపజేసింది.

## అమరావతి సృష్టికర్త వెంకటాద్రికి ఘన నివాళులు

- పంట పొలాలను పరిశీలించిన అశోక్ జాడౌన్

**గుంటూరు, మహానాడు:**
రెండు రోజులుగా భారీ వరదలు, వర్షాలతో అతలాకుతలమైన ఆంధ్రప్రదేశ్లో పర్యటన నిమిత్తం ఢిల్లీ నుంచి వచ్చిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ )జాతీయ అధ్యక్షుడు అశోక్ జాడౌన్ ఆదివారం ఉమ్మడి కృష్ణాజిల్లాలో, సోమవారం ఉమ్మడి గుంటూరు జిల్లాలో పర్యటించారు. అందులో భాగంగా అమరావతిని సందర్శించారు. అమరావతిలోని కేంద్ర పురావస్తు శాఖ సంగ్రహాలయాన్ని మహా చైత్యాన్ని, ధ్యాన బుద్ధ విగ్రహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమరావతి జమీందారు కింగ్ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు గురించి డాక్టర్ జాస్తి వీరాంజనేయులు వివరించారు. అమరావతి సృష్టికర్త విగ్రహానికి ఘన నివాళులర్పించారు.

భవిష్యత్తులో అమరావతి మేటి నగరంగా వెలుగొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవతలు కొలువుండే ఉండే



రాజధాని అమరావతిని సందర్శించటం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తరువాత అమరావతి పొలాలు వైకుంటాపురం, పెదమద్దూరు పాడైపోయిన పొలాలను పరిశీలించారు. అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్, అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) సంయుక్త కార్యదర్శి గోళ్ళ మాల్యాద్రి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ హొటల్లో, లాడ్జిల్లో గలీజు పనులు!

**(రాజా రమేష్)**

గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో కొన్ని హొటళ్లు, లాడ్జిల్లో గలీజు పనులకు అడ్డాగా మారాయి. పేరొందిన లాడ్జిలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రబిందువయ్యాయి. ప్రధానంగా విజయవాడ గాంధీనగర్ తో పాటు శివార్లలో ఉన్న కొన్ని స్టార్ హొటళ్లలోను , లాడ్జిల్లోనూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. వ్యభిచారం, పేకాట కేంద్రాలకు అవి చిరునామాగా మారాయనే ప్రచారం జోరుగా సాగుతోంది.

అప్పుడప్పుడు పోలీసులు తనిఖీలు చేసి పేకాట



శిబిరాలు, వ్యభిచార ముఠాల గుట్టు రట్టు చేస్తున్నారు. కానీ, పూర్తి స్థాయిలో నిఘా లేకపోవడంతో మళ్ళీ షరా'మామూలే' అన్నట్టుగా అక్రమాలు కొనసాగుతున్నాయి. కొంత మంది స్నేహితులు కలిసి హొటల్ గదిని అద్దెకు తీసుకుని రోజంతా పేకాడుతున్నారు. దానికి తోడు మందు, మాంసం రూమ్‌కి తెప్పించుకుని ఎంజాయ్ చేస్తున్నారు. మరికొందరేమో గదులను రోజుల తరబడి అద్దెకు తీసుకుని పేకాటరాయుళ్ళను పిలిచి పేకాట ఆడిస్తున్నారు.

గతంలో ఒకటి, రెండుసార్లు పేకాట శిబిరాలపై పోలీసులు దాడులు జరిగాయి. కానీ కఠిన చర్యలు చేపట్టకపోవడంతో పరిస్థితి ఎప్పటిలానే మారింది. ఏయే హొటళ్లలో, లాడ్జిల్లో పేకాట జోరుగా నడుస్తుందన్న



విషయం బహిరంగ రహస్యమే. కానీ ఫిర్యాదు వస్తేనేగాని పోలీసులు తనిఖీలు చేస్తున్నారు తప్పితే అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

మరోవైపు, పెద్ద హొటళ్లు, లాడ్జీల్లో తనిఖీలు నిర్వహించని పోలీసులు.. ఏదో మొక్కుబడిగా చిన్న హొటళ్లపై పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. లాడ్జీల్లో హైటెక్ వ్యభిచారం జోరుగా సాగుతోంది. ఎక్కడెక్కడి నుంచో మహిళలను తీసుకొచ్చి ఇక్కడి లాడ్జీల్లో వ్యభిచారం చేయిస్తున్నారు. వాట్సప్‌లో అమ్మాయిల ఫోటోలను పంపిస్తూ, ఫలానా హొటల్‌కు రావాలని విటులను పిలిపిస్తున్నారు. ఇకనైనా పోలీసులు దృష్టి పెడితే పేకాట రాయులను, వ్యభిచారం నిర్వహించే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు.



# అమరావతి సేఫ్!

- కృష్ణాతో రాజధానికి ఇబ్బంది లేదు
- వైసీపీ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు
- రాజధానిలో కాలువలు, రిజర్వాయర్ల నిర్మాణంతో నీటి నిల్వ
- గతంలో నిర్మించిన ఐకానిక్ భవనాలు, క్వార్టర్లుకు ఇబ్బంది లేదు
- ఐఐటి నిపుణులు నివేదిక
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**విజయవాడ, మహానాడు:** గత ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతో అమరావతి మునిగిపోతుందని విష ప్రచారం చేసిందనిపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ విమర్శించారు. అమరావతి పూర్తిగా సేఫ్ జోన్ లో ఉందని, ఎలాంటి ఇబ్బందీ లేదన్న మంత్రి... భవిష్యత్తులో కూడా ఎలాంటి దుష్ప్రచారం నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. స్థానిక సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

**అమరావతికి ముంపు లేకుండా రిజర్వాయర్లు, కాల్వల నిర్మాణం**

అమరావతి రాజధానికి పనికిరాదని గత ప్రభుత్వం ప్రచారం చేయడంతో పాటు ప్రపంచబ్యాంకు కూడా నిధులు ఇవ్వొద్దని లేఖలు రాసింది. కృష్ణా నదికి రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందీ కలగలేదన్నారు. అమరావతి డిజైన్ సమయంలోనే వరద ఇబ్బందులు లేకుండా కాల్వలు, రిజర్వాయర్లు ప్రతిపాదనలు చేశాం. కొండవీటి వాగు, పాల వాగుల ప్రవాహంతో పాటు గ్రావిటీ కెనాల్స్ డిజైన్ చేశామని మంత్రి చెప్పారు. వచ్చే వర్షాకాలం నాటికి ఈ మూడు కెనాల్స్ ను పూర్తి చేసేలా త్వరలోనే టెండర్లు పిలుస్తాం. అనంతవరం నుంచి ఉండవల్లి వరకూ 23.6 కిమీలతో కొండవీటి వాగు, దొండపాడు నుంచి కృషాయపాలెం వరకూ 16.7 కి.మీ మేర పాల వాగు, వైకుంఠపురం గ్రావిటీ కెనల ను 8 కిమీ మేర అభివృద్ధి చేస్తామన్నారు.

మొత్తం 48.3 కి.మీ మేర ఈ మూడు కాలువలు అభివృద్ధి చేస్తాం. వాగులు కొన్ని చోట్ల ఉండాల్సిన దానికంటే కూచించుకుపోయిందన్నారు. గత వందేళ్లలో కృష్ణా నదికి వచ్చిన వరద ప్రవాహాన్ని పరిగణనలోకి తీసుకుని మూడు కాల్వలు అభివృద్ధి చేస్తున్నామని మంత్రి చెప్పారు. వీటితో పాటు 6 రిజర్వాయర్లు నిర్మాణం కూడా చేపడుతున్నట్టు మంత్రి నారాయణ చెప్పారు. సీడ్ కేపిటల్ లోపల నీరు కొండ వద్ద 0.4 టీఎంసీలు, కృష్ణాయపాలెం వద్ద 0.1 టీఎంసీలు, శాఖమూరు వద్ద 0.01టీఎంసీలు సామర్థ్యంతో రిజర్వాయర్లు, సీడ్ కేపిటల్ వెలుపల లాం వద్ద 0.3 టీఎంసీ లు,పెద పరిమి వద్ద 0.2 టిఎంసి ల,వైకుంఠపురం వద్ద 0.3 టిఎంసి ల సామర్థ్యం తో మొత్తం 6 రిజర్వాయర్లు నిర్మాణం చేపడుతున్నాం...ఎంత వర్షం వచ్చినా సరే కాలువలు, రిజర్వాయర్లు సరిపోతాయన్నారు.

కవేళ ఇవి నిండిపోయినా సరే కృష్ణా నదిలోకి పంపింగ్ చేసేందుకు కూడా ప్రతిపాదనలు ఉన్నట్లు మంత్రి చెప్పారు. 12,350 క్యూసెక్కుల కెపాసిటీ తో ఉండవల్లి వద్ద, 4000 క్యూసెక్కుల కెపాసిటీతో బకింగ్ హాం కెనాల్ లోకి,5650 క్యూసెక్కుల కెపాసిటీ తో వైకుంఠపురం వద్ద లిఫ్ట్ లు ఏర్పాటు చేస్తామని చెప్పారు..అన్నీ పూర్తయితే ఎంత వర్షం పడినా ఒక్క చుక్క కూడా నీరు నిల్వ ఉండదు..భవిష్యత్తులో కృష్ణా నదికి మరింత భారీ వరద వచ్చినప్పటికీ రాజధాని అమరావతికి ఎలాంటి డోకా ఉండదని స్పష్టం చేశారు.మరోవైపు కృష్ణానదికి 15 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా తట్టుకునేలా కరకట్టను బలోపేతం చేసేలా రీ డిజైన్ చేస్తామన్నారు.

**భవనాలన్నీ బలంగానే ఉన్నాయి: ఐఐటి నిపుణులు నివేదిక**

రాజధానిలో 2014-2019 మధ్య నిర్మించిన భవనాలు మధ్యలోనే నిర్మాణాలు నిలిచిపోయాయి. గత ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడం తో ఆయా భవనాలు సామర్థ్యం ఎలా ఉందనే దాని పై ప్రభుత్వం దృష్టి పెట్టింది. దీని కోసం ఐఐటి హైదరాబాద్, ఐఐటి చెన్నైలకు భవనాలు పరిస్థితిపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కోరింది. ఈ నివేదిక ప్రభుత్వానికి అందింది. ఐకానిక్ భవనాలైన సెక్రటేరియట్ టవర్లు, హై కోర్టు తో పాటు అధికారులు, ఉద్యోగుల కోసం నిర్మాణం చేసిన 3600 ఫ్లాట్ లకు ఎలాంటి ఇబ్బందీ లేదని. వాటి నిర్మాణం కొనసాగించుకోవచ్చని నివేదికలు అందాయి. ఆయా నిర్మాణాల పనులకు రాబోయే రెండు నెలల్లో టెండర్లు పిలుస్తామన్నారు. ఐకానిక్ భవనాల రాఫ్ట్ ఫౌండేషన్ కూడా బలంగా ఉందన్నారు. అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులకు వర్షాల వల్ల ఇబ్బంది కలిగిందని..త్వరలో పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు.

**రాజధాని రైతులకు రేపు లేదా ఎల్లుండి కౌలు నిధులు జమ**

రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఒక ఏడాది కౌలు కింద 175 కోట్ల రూపాయలను రేపు లేదా ఎల్లుండి జమ చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు. ల్యాండ్ పూలింగ్కు భూములిస్తామంటే నేనే వెళ్లి స్వయంగా తీసుకుంటా.. రాజధానిలోని కొన్ని గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ కింద గతంలో రైతులు భూములు ఇవ్వలేదని...అలాంటి వారు ప్రస్తుతం భూములు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారు. అలా భూములు ఇస్తానంటే వారి ఇంటికి స్వయంగా నేనే వెళ్లి అంగీకార పత్రాలు తీసుకుంటానని మంత్రి నారాయణ చెప్పారు.

**వరద బాధితులకు పన్నుల చెల్లింపునకు గడువు పొడిగిస్తాం**

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన వివిధరకాల పన్నులకు గడువు ఈ నెల 30తో ముగిస్తున్నప్పటికీ వరదల కారణంగా ఆయా ప్రాంతాల వారికి వెసులుబాటు కల్పించేలా గడువు పొడిగిస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉంది

- సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**తిరుమల, మహానాడు:** తిరుమలలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం తొలిసారి శ్రీవారిని దర్శనానికి వచ్చిన సోమిరెడ్డి.. ఆయన వెంట తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కుటుంబంతో పాటు కుమార్తె డాక్టర్ సోమిరెడ్డి సింధు కుటుంబ సభ్యులు ఉన్నారు. శ్రీ వారి దర్శనం అనంతరం సోమిరెడ్డిని ఆలయ మర్యాదల ప్రకారం టీటీడీ అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో సోమిరెడ్డి ఏమన్నారంటే... ఏడుకొండల వాడి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని, రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకున్నాను.

ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక కష్టాల నుంచి విముక్తి కల్పించడంతో పాటు అద్భుతమైన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే శక్తిని చంద్రబాబు నాయుడుకి ఇవ్వాలని శ్రీవారిని



వేడుకున్నాను. మొన్న వరదలు పోటెత్తిన సమయంలో ప్రకాశం బ్యారేజీ పైకి వదిలిన బోట్ల వెనుక ఎవరున్నారో.. వాటి రంగులే చెబుతున్నాయి.. పొరపాటున ఏమైనా జరిగివుంటే పరిస్థితి ఏంటి? వైసీపీ ఐదేళ్ల పాలనలో గాడి తప్పిన వ్యవస్థలన్నింటిని సక్రమ మార్గంలో పెట్టి ప్రజలకు మంచి పాలన అందించేందుకు దేవుడి ఆశీస్సులతో ఎన్డీయే ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

# ఎమ్మెల్యే జగన్‌కు ఎక్స్‌లో లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్!

**అమరావతి, మహానాడు:** పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఎక్స్‌లో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

ఏం చదివావో తెలియదు.. ఎక్కడ చదివావో అస్సలు తెలియదు.. నువ్వు విద్య శాఖ గురించి లెక్చర్ ఇవ్వడం వింతగా ఉంది ఫేకు జగన్! కనీస అవగాహన లేకుండా రాత్రి ఆత్మలతో మాట్లాడి, ఉదయం మీరు తీసుకున్న నిర్ణయం 1000 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పాలిట శాపంగా మారింది. సీబీఎస్ఈ విధానంలో పరీక్షలు రాయడానికి అవసరమైన సామర్థ్య పెంపు, ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణ ఇవ్వకుండానే పరీక్షా విధానం మార్చడం వల్ల పదో తరగతి చదువుతున్న 75 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

ఆత్మలతో కాకుండా నిపుణులతో చర్చించి, వచ్చే విద్య సంవత్సరం 6వ తరగతి నుండే పరీక్షా విధానంలో మెల్లగా మార్పులు తీసుకొచ్చి సీబీఎస్ఈలో పరీక్షలు రాసేందుకు సిద్ధం చేస్తాం. గుడ్లు, చిక్కి, ఆఖరికి ఆయమ్మల జీతాలు కూడా బకాయి పెట్టిపోయిన కంసమామ అయిన మీరు ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాను అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. అన్నట్టు మీరు అంత ఉద్ధరిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గినట్టో సెలవివ్వండి అని కౌంటర్ వేశారు.





జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 17, సెప్టెంబర్ 2024

# కాలువల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు

- నేటి నుంచి స్వచ్ఛత హీ సేవా
- కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు, మహానాడు:** నగరపాలక సంస్థ పరిధిలో రోడ్ల వెంబడి ఉన్న కొబ్బరి బోండాల, టిఫిన్, టీ విక్రయదారులు వ్యర్థాలను రోడ్ల మీద, డ్రైన్లలో వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి వారికి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం కమిషనర్ ఏటి అగ్రహారం, శాంతి నగర్, జిటి రోడ్, సంపత్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రధాన రహదారుల వెంబడి ఉన్న వివిధ వ్యాపారాలు చేసే వారు వ్యర్థాలను రోడ్ల మీద, కాల్వల్లో వేస్తున్నారని, ప్రధానంగా కొబ్బరి బోండాలు డ్రైన్లలో వేయడం వలన మురుగు పారుదలకు అడ్డంకిగా ఉంటుందన్నారు. వ్యర్థాలు డ్రైన్లలో వేసే వారీపై కఠిన చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగా భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తామని స్పష్టం చేశారు. డ్రైన్లలో మురుగు పారుదల లేకుంటే స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని, వర్షాలకు వచ్చే నీరు కూడా ఇళ్ళల్లోకి వస్తుందన్నారు.

శాంతి నగర్, సంపత్ నగర్ ల్లో స్థానిక ప్రజల నుండి



అందిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల పరిష్కారానికి ఆయా విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానికంగా ఉండే వార్డ్ సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా నిర్దేశిత సమయాల్లో విధుల్లో ఉండాలని ఆదేశించారు. మంగళవారం నుండి ప్రారంభం కానున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల నిర్వహణకు సచివాలయం వారీగా కార్యాచరణ సిద్దం చేసుకోవాలన్నారు. పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, టిపిఎస్ లక్ష్మణ స్వామి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకే తొలి ప్రాధాన్యం

- ప్రతిష్ఠాత్మకమైన ఏపీపీసీబీ చైర్మన్‌గా మాజీ ఐఏఎస్ కృష్ణయ్య
- చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కృష్ణయ్య
- అభినందనలు తెలిపిన నేతలు, పార్టీ కార్యాలయ సిబ్బంది
- సీఎం, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కృష్ణయ్య

**విజయవాడ, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) బీసీల పార్టీ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి రుజువు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ప్రజాహితం కోసం, పార్టీకోసం కష్టపడిన ఎందరో ఆశావాహులు ఎదురుస్తున్న కీలకమైన నామినేటెడ్ పోస్టుల భర్తీకి తొలి అడుగు పడింది. అందులో భాగంగానే విశ్రాంతి ఐఏఎస్ అధికారి పి.కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ సందర్భంగా ఏపీపీసీబీ ప్రధాన కార్యాలయంలో చైర్మన్‌గా కృష్ణయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన కృష్ణయ్యను పార్టీ కార్యాలయ సిబ్బంది, నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు. తొలి నామినేటెడ్ పోస్టును దక్కించుకున్న కృష్ణయ్య కోసం కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, ప్రోగ్రాం కమిటీ ఇంఛార్జ్ నున్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ..తొలి నామినేటెడ్ పోస్టును బీసీలకు చంద్రబాబు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీపీసీబీ చైర్మన్‌గా ఆయన రాష్ట్రానికి మరిన్ని విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఐఏఎస్ అధికారిగా కృష్ణయ్యకు ఉన్న అపారమైన అనుభవంతో ప్రభుత్వానికి, ప్రజలకు మరిన్న ఉన్నతమైన సేవలు అందించాలని కాంక్షించారు.

# ఎన్ఏఆర్ఈడీ సీవో అమరావతి అధ్యక్షునిగా గళ్ళా రామచంద్ర రావు

**విజయవాడ, మహానాడు:** నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ (ఎన్ఏఆర్ఈడీ సీవో)అమరావతి అధ్యక్షునిగా శ్రీ భ్రమర టౌన్షిప్ అధినేత గళ్ళా రామచంద్ర రావును ఎన్ఏఆర్ఈడీ సీవో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఎన్ఏఆర్ఈడీ సీవో జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో కొత్త కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గళ్ళా రామచంద్రరావుకు, కమిటీకి ఎన్ఏఆర్ఈడీ సీవో బోర్డు గౌరవ సభ్యులయిన వివి నర్సయ్య, జి.పున్నారావు, కే రామకోటేశ్వరరావు, వి. శ్రీనివాసరావు, రాజవరపు రవి, ఎం.ఎం కొండయ్య లు శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా గళ్ళా రామచంద్ర రావు మాట్లాడుతూ... ఎన్ఏఆర్ఈడీ సీవో అధ్యక్షునిగా తనని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్టు తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రతి ఒక్కరికి అవసరమైన సహాయ సహకా రాలు అందిస్తానని ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకొని భవిష్యత్తులో ఈ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందే విధంగా పనిచేస్తానని, రాజధాని అమరావతి ప్రాంతంలో అన్ని అనుమతులు ఉన్న అప్రూవుడ్ లే - అవుట్ లు మాత్రమే చేయాలని, అటువంటి లేఔట్లను మాత్రమే ఎన్ఏఆర్ఈడీ సీవో ప్రోత్సహిస్తుందని గళ్ళా రామచంద్రరావు తెలిపారు. ముఖ్యంగా రాజధాని అమరావతి అభివృద్ధికి ఎన్ఏఆర్ఈడీ సీవో కొత్త కమిటీ శాయశక్తుల కృషి చేస్తుందని గళ్ళా రామచంద్రరావు తెలిపారు.

**కొత్తగా ఎన్నికైన కమిటీ**

గళ్ళా రామచంద్రరావు - ప్రెసిడెంట్
ఏ. సాంబశివరావు - ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్
ఎన్ రాంబాబు - జనరల్ సెక్రటరీ
మారం చంద్ర శేఖర్ - ట్రెజరర్
పెద్ది సుబ్బారావు - వైస్ ప్రెసిడెంట్
ఎం.హనుమంతరావు - వైస్ ప్రెసిడెంట్
ఎం. రామకృష్ణ - వైస్ ప్రెసిడెంట్
పి.వి.కే చైతన్య - వైస్ ప్రెసిడెంట్
టి దుర్గాప్రసాదరావు - జాయింట్ సెక్రటరీ
జి.శివ నాగబాబు - జాయింట్ సెక్రెటరీ
అజీమతుల్లా - జాయింట్ సెక్రటరీ
కె వి ఎస్ రామాంజనేయులు - ఈసీ మెంబర్
ఎం.సత్యనారాయణ - ఈసీ మెంబర్
డి.రమేష్ కుమార్ - ఈసీ మెంబర్
కె.కృష్ణ - ఈసీ మెంబర్
జి.కృష్ణ హేమంత్ - ఈసీ మెంబర్
డి.రమేష్ కుమార్ - ఈసీ మెంబర్

10

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 17, సెప్టెంబర్ 2024


# దండికుటీర్‌ను సందర్శించిన సీఎం చంద్రబాబు

- గాంధీకి నివాళులర్పించిన ముఖ్యమంత్రి
- సీఎంకు దండి కుటీర్ విశిష్టితను వివరించి, సందర్శించాలని సూచించిన పీఎం మోదీ

**గుజరాత్, మహానాడు:** స్వాతంత్ర్య సమరయోధుడు గాంధీ జీవిత చరిత్రతో ఏర్పాటు చేసిన దండి కుటీర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ -2024లో పాల్గొనేందుకు గుజరాత్ లోని గాంధీనగర్ కు వెళ్లిన సీఎం చంద్రబాబును దండి కుటీర్ ను సందర్శించాలని ప్రధాని మోదీ సూచించారు.

గాంధీ జీవిత విశేషాలను అత్యాధునిక టెక్నాలజీతో, అరుదైన చిత్రాలతో ఏర్పాటు చేసిన దండి కుటీర్ గురించి ప్రధాని మోదీ ద్వారా తెలుసుకున్న సీఎం... రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అనంతరం సందర్శించి కాసేపు అక్కడ గడిపారు. సందర్శకుల పుస్తకంలో తన అభిప్రాయాలను సీఎం చంద్రబాబు రాశారు. గాంధీజీని స్మరించుకుని స్మృతికి నివాళులర్పించారు. దండి కుటీర్ సందర్శన తన జీవితంలో మరపురాని ఘటనగా గుర్తిండి పోతుందని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు.

గాంధీ జీవిత చరిత్రను భవిష్యత్తు తరాలు తెలుసుకునేలా దండికుటీర్ ఉందని అభిప్రాయపడ్డారు. అనంతరం సీఎం చంద్రబాబు గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో తేనేటి విందుకు హాజరయ్యారు. భారతదేశపు రాజకీయాల్లో విజనరీ లీడర్‌గా, అభివృద్ధి పాలకుడిగా చంద్రబాబు నాయుడు తనకు ఎప్పటి నుండో స్ఫూర్తిగా ఉన్నారని గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ కొనియాడారు. భూపేంద్ర



పటేల్ ఆతిథ్యానికి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వానికి సంబంధించి పలు ప్రభుత్వ పాలసీలపై ఆ రాష్ట్ర సీఎం భూపేంద్ర పటేల్‌తో ఏపీ సీఎం చంద్రబాబు చర్చించారు. అనంతరం అమరావతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బయలుదేరారు.

# టీడీపీది అభివృద్ధి బాట... వైసీపీది జైళ్ళ బాట!

- పార్టీ కార్యకర్తలపై దాడులను తీవ్రంగా ఖండించిన గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వందరోజులు పాలనలో ప్రజల కోసం, ప్రజాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి ప్రజా విశ్వాసాన్ని కోల్పోయి ప్యాలెస్ లో ఉండి ఇప్పుడు అధికారం కోల్పోయిన కొద్దిరోజుల్లోనే తట్టుకోలేక వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం కార్యాలయం పై దాడి చేసిన ఆనాటి ఎంపీ నందిగామ సురేష్, మాచర్లలో అల్లర్లు సృష్టించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సబ్ జైల్లో ఉంటే పరామర్శించేందుకు ప్రజల మధ్యకు వచ్చారు. ఆయన బాటలో దర్శి వైసీపీ నాయకులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కూడా దేకనకొండలో






తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యకర్తలపై దాడులు చేసిన వారు సబ్ జైల్లో ఉంటే పరామర్శలకు వచ్చారని టీడీపీ దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విమర్శించారు.

ఈ మేరకు ఆమె సోమవారం మీడియాతో మాట్లాడారు. దర్శి ప్రాంతంలో ఇలాంటి దాడులు ఎప్పుడు లేవని అన్నారు. అయ్యా శివప్రసాద్ రెడ్డి ఎన్నికల్లో మీరు చేసిన దౌర్జన్యాలు, దాడులు ప్రజలందరికీ తెలుసు.. మేము స్వల్ప తేడాతో ఎందుకు ఓడిపోవలసి వచ్చిందో ప్రజలకు అర్థం చేసుకున్నారు. ప్రజా విశ్వాసం లేని మీరు ప్రజలను రెచ్చగొట్టి ఇంకా రాజకీయాలు చేయాలనుకోవడం సరికాదని ఆమె హితవు పలికారు. ఇప్పటికైనా దర్శి నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణ నెలకొనేలాగా వైసీపీ శ్రేణులను సమన్వయపర్చుకోవాలని బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి సూచించారు. పార్టీ కార్యకర్తలపై దాడులను లక్ష్మి తీవ్రంగా ఖండించారు. దాడులకు తెగబడుతున్న వైసీపీ మూకలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

# నిరుద్యోగులకు ఉపాధికల్పనే లక్ష్యం

- జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** నిరుద్యోగుల ఉపాధికి దారి చూపే కీలక వేదికగా ఎంప్లాయిమెంట్ సెల్ ప్రారంభించామని, వలసలను నివారించి అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఉపాధి చూపడమే లక్ష్యంగా పనిచేస్తామని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. చదువు మధ్యలో ఆపిన వారు, డిగ్రీ తరువాత ఉపాధి కోసం అన్వేషించే వారికి ఉద్యోగాల కోసం తమవంతు కృషి చేస్తున్నామని ఆమె ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు.

ఎంప్లాయిమెంట్ సెల్ పేరిట క్యూ ఆర్ కోడ్ లింకులో అభ్యర్థుల వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకుంటే నిరుద్యోగి అనే గుర్తింపు వస్తుందన్నారు. తద్వారా వారి అర్హతకు తగిన ఉద్యోగం పొందే అవకాశం దక్కుతోందన్నారు. చదువుతో సంబంధం లేకుండా 14 ఏళ్ళు దాటిన ఎవరైనా ఈ ఎంప్లాయిమెంట్‌సెల్ లో తమ అర్హతల వివరాలను నమోదు చేసుకోవచ్చునని వివరించారు. విద్యార్హత, ఆధార్, కులం, నివాస ధ్రువపత్రాలతో ఉపాధి అవకాశానికి నమోదు చేసుకోవచ్చన్నారు.

దర్శి, కురిచేడు, దొనకొండ, తాళ్లూరు, ముండ్లమూరు ప్రాంతాల్లో చాలా మంది యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఇతర దూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని, తమ దృష్టికి వచ్చినట్టు గొట్టిపాటి లక్ష్మి అన్నారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్, బెంగుళూరు వంటి ప్రాంతాలకు వెళ్ళి తాపీ మేస్త్రీలు, వర్కర్లుగా పనిచేస్తున్నారని, వీరందరికీ స్థానికంగా ఉపాధి దొరకకపోవడమే కారణమని గుర్తించామన్నారు. ఇలాంటి పరిస్థితులను సరిదిద్ది స్థానికంగానే ఇక్కడి యువతకు ఉపాధి చూపేందుకు ప్రణాళికాబద్ధంగా కొన్ని ప్రముఖ కంపెనీలతో చర్చించి, ఈ ఎంప్లాయిమెంట్ సెల్ రూపొందించామని గొట్టిపాటి లక్ష్మి వివరించారు.

ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి సహకారంతో రాష్ట్ర మంత్రి




డోలా బాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహాయ సహకారాలతో దర్శి నియోజకవర్గ అభివృద్ధికి అనేక రకాల ఆలోచనలు చేస్తున్నామని ఆమె తెలిపారు. రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలో దిశానిర్దేశం చేసే రాజకీయ అనుభవశాలి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వ సవ్యసాచిగా ఉన్న డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, యువ నాయకత్వానికి స్ఫూర్తిగా నిలిచిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మార్గదర్శకంలో తాను దర్శి అభివృద్ధి రూపురేఖలు మార్చాలనే తపనతో పనిచేస్తున్నట్టు గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

దర్శి నియోజకవర్గ యువతకు ఉపాధి చూపడంలో మా సంకల్పానికి తోడుగా నిలిచే ప్రతీ ఒక్క కంపెనీని, సంస్థను కలుపుకొని ముందుకు వెళతామని, దర్శి సర్వతోముఖాభివృద్ధికి అహరహం పనిచేయడమే మా లక్ష్యమని ఆమె వివరించారు. తన ఆశయ లక్ష్యానికి సహకరించే ప్రతీ ఒక్క టీడీపీ, జనసేన, బీజేపీ అధినాయకత్వానికి, కార్యకర్తల శ్రేణులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, కురిచేడు మండల పార్టీ అధ్యక్షుడు నెమలయ్య, దొనకొండ మండల పార్టీ అధ్యక్షుడు శివ కోటేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షుడు యాదగిరి వాసు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పదవుల పంపిణీ షురు

## కృష్ణయ్యతో ప్రారంభం - పార్టీ ఆఫీసు నేతలకు నోచాన్స్?

(మార్తి సుబ్రహ్మణ్యం)



తెలుగు తమ్ముళ్లతోపాటు, కూటమి నేతలు గత మూడు నెలలుగా ఎదురుచూస్తున్న పదవుల పండగ ఈ నెలాఖరు నుంచి ప్రారంభం కానుంది. ఆ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు తన మనసులోని మాటను, పార్టీ నాయకుల వద్ద వెల్లడించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ఆయన అటు, బీజేపీ- జనసేన నాయకత్వాలతో చర్చించారు. కాకపోతే టీటీడీకి సంబంధించి బీజేపీ నుంచి ఢిల్లీ స్థాయిలో ఎక్కువ ఒత్తిళ్లు ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అమిత్‌షా నుంచి నడ్డా వరకూ, చాలామంది టీటీడీ పాలకమండలికి సిఫార్సు చేశారంటున్నారు.

ఇక 60: 20:10 నిష్పత్తిలో జరిగే పదవుల పంపిణీ ప్రకియలో, తమ వాటా కొంచెం పెంచాలని చంద్రబాబును కలిసిన బీజేపీ సంఘటనా మంత్రి మధుకర్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అభ్యర్ధించినట్లు తెలుస్తోంది. అంటే అదనంగా మరో రెండు, మూడు కార్పొరేషన్ చైర్మన్ పదవులను బీజేపీ ఆశిస్తోందన్నమాట.

ఇదిలాఉండగా తొలి విడతలో.. గత ఎన్నికల్లో పొత్తులో సీటు కోల్పోయిన నేతలు, పార్టీకి ప్రత్యక్షంగా-పరోక్షంగా సేవలందించిన వర్గాలకు, నామినేటెడ్ పదవులివ్వాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అంటే పిఠాపురం వర్మ, వర్ల రామయ్య, పట్టాభి, జీవీరెడ్డి, దేవినేని ఉమ, మాజీ ఎమ్మెల్సీలు బుద్దా వెంకన్న, బీద రవిచంద్ర, మంతెన సత్యనారాయణరాజు, ఆనం వెంకటరమణారెడ్డి, మాల్యాద్రి, కోనేరు సురేష్ లాంటి నేతలకు తొలి దశలోనే పదవులు దక్కే అవకాశం ఉందంటున్నారు.

ఇక తెలంగాణలో బక్కని నర్సింహులు, నర్సిరెడ్డి, అరవిందకుమార్‌గౌడ్, కాట్రగడ్డ ప్రసూన, తిరునగరి జ్యోత్స్న వంటి నేతల్లో ఒకరిద్దరికి కూడా నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇవ్వవచ్చంటున్నారు. ఏపీ టీటీడీలోనే పోటీ ఎక్కువగా ఉన్నందున, తెలంగాణ నేతలకు శ్రీశైలం, విజయవాడ కనకదుర్గ దేవస్థానం కమిటీలలో స్థానం కల్పించవచ్చంటున్నారు. నిజానికి ఏపీలో పార్టీలోపాటు, కూటమి నుంచి ఒత్తిళు ఎక్కువగా ఉన్నందున తెలంగాణకు పదవులివ్వలేనని, ఇటీవల తెలంగాణ టీడీపీ నేతలతో జరిగిన సమావేశంలో చంద్రబాబు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

ఇక పార్టీ ఆఫీసులో తిష్టవేసిన వారికి కాకుండా, క్షేత్ర స్థాయిలో పనిచేసే సామాజికవర్గాల నాయకులకే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు, చాలాకాలం నుంచి క్షేత్ర స్థాయిలో పార్టీ ప్రత్యర్ధులతో పోరాడుతున్నారు. వీరిపై జగన్ ప్రభుత్వంలో కేసులు కూడా నమోద య్యాయి.

వీరికి ప్రతిసారీ పదవులు దక్కడం లేదు. కానీ ఆ అవ కాశాలు, వారికి కాకుండా.. వారి సామాజికవర్గం నుంచి, పార్టీ ఆఫీసులో ప్రాతినిధ్యం వహిస్తున్న నేతలకే దక్కుతున్న సంప్రదాయం, చాలాకాలం నుంచి కొనసాగుతోంది. నిజానికి వీరు ఎవరన్నది ఆ సామాజికవర్గాలకే తెలియదు. వారికి పోరాటాలు తెలియవు. కానీ పార్టీ ఆఫీసులో పెద్దల ప్రాపకం సంపాదించి, కులంకార్డుతో పార్టీ ఆఫీసు నాయకులుగా చలామణి అవుతున్న వైనం.. ఆయా సామాజికవర్గాల మనుసులను గాయపరుస్తోంది.

ఈ విషయం ఆలస్యంగా గ్రహించిన నాయకత్వం.. పార్టీ ఆఫీసునేతలకు కాకుండా.. క్షేత్రస్థాయిలో పోరాడి న వారికే, పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు చె బుతున్నాయి.

పదవుల పండగను మాజీ ఐఏఎస్ అధికారి, పార్టీకి కొన్నేళ్ల నుంచి విశేష సేవలందిస్తున్న కృష్ణయ్యతో ప్రారంభించడంపై పార్టీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు చైర్మన్‌గా కృష్ణయ్యను నియమిస్తూ, తాజాగా ఉత్తర్వులు వెలవడ్డాయి. ఆయన ఇటీవలి ఎన్నికల్లో పార్టీ అభ్యర్ధుల నామినేషన్ వ్యవహారాలతోపాటు, ఎన్నికల కమిషన్‌కు ఉత్తర ప్రత్యుత్తరాలు-ఫిర్యాదులతో పాటు చంద్రబాబు అప్పగించిన, అనేక టాస్కులను విజయవంతంగా ముగించిన విషయం తెలిసిందే. కృష్ణయ్య మాదిరిగా గత ఎన్నికల ముందు నుంచీ పార్టీకి ప్రత్యక్షంగా-పరోక్షంగా పనిచేసిన వారి సేవలను కూడా ప్రభుత్వం వినియోగించుకోనుంది.

### సీపీఆర్ఓ ఏరీ?..

కాగా ఇప్పటివరకూ సీఎంఓలో సీపీఆర్‌ఓను నియమించకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. అధికారంలోకి వచ్చి మూడునెలలు దాటినప్పటికీ, ఇప్పటివరకూ కీలకమైన సీపీఆర్‌ఓను భర్తీ చేయకపోవడమే ఆశ్చర్యం. గతంలో బాబు సీఎంగా ఉన్నప్పుడు కూడా సీపీఆర్‌ఓ అంటూ ఎవరినీ నియమించలేదు. మీడియాతో లైజనింగ్ చేసే కీలకమైన ఈ పోస్టును, జగన్ సీఎం అయిన రెండురోజుల్లోనే భర్తీ చేసిన విషయం తెలిసింది. జగన్ సీఎంఓలో దాదాపు అరడజను మంది జర్నలిస్టులను వివిధ హోదాలతో నియమించారు. కాగా ప్రస్తుతం సీపీఆర్‌ఓ అంటూ ఎవరూ అధికారికంగా ఎవరూ లేకపోయినప్పటికీ, చంద్రబాబు వద్ద పనిచేస్తున్న, మాజీ జర్నలిస్టు ఆలూరు రమేష్ ఆ బాధ్యతలు చూస్తున్నారు.

# మరోసారి పేదల వ్యతిరేకి అని నిరూపించుకున్నారు

**అమరావతి,మహానాడు:** చంద్రబాబు గారూ.. గవర్నమెంటు స్కూళ్లలో సీబీఎస్‌ఈ రద్దుతో మీరు మరోసారి పేదల వ్యతిరేకి అని నిరూపించుకున్నారు. తద్వారా నాణ్యమైన విద్యకు గండికొడుతున్నారు. ముఖ్యమంత్రిగా మీరు, విద్యాశాఖ మంత్రిగా మీ కుమారుడు తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వస్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నారు.

మీ ఇళ్లల్లో పిల్లలకు అత్యుత్తమ చదువులు అందించాలనుకుంటారు కానీ, గవర్నమెంటు స్కూలు పిల్లల విషయంలో వివక్ష ఎందుకు? వాళ్లు ఎప్పటికీ కింద స్థాయిలోనే ఉండిపోవాలా? వారి జీవితాలకు మీరు శాపంపెట్టిన మాదిరిగా ఈ నిర్ణయాలు ఏంటి?

దశాబ్దాలుగా ఎవరూ పట్టించుకోకపోవడంతో గవర్నమెంటు స్కూళ్ల రూపురేఖలు మార్చే కార్యక్రమాలను రద్దుచేయడం ఎంతవరకు సమంజసం? ముఖ్యమంత్రిగా మీ 14 ఏళ్లకాలంలో చేయలేని పనులన్నీ ఐదేళ్లలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం చేసింది.

నాడు-నేడు, ఇంగ్లీషు మీడియం, సీబీఎస్‌ఈ, ఐబీవైపు అడుగులు, టోఫెల్, సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్, తరగతి గదుల్లో 6వ తరగతి నుంచి ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్, 8వ తరగతి వచ్చే సరికే ట్యాబుల పంపిణీ, విద్యాకానుక, రోజుకో మెనూతో గోరుముద్ద ఇలా పేద పిల్లల తలరాతలను మార్చే చదువులను అందించడానికి వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను తీసుకువచ్చింది. మీ హయాంలో ఇప్పుడు ఒక్కొక్కటిగా వీటిని రద్దుచేస్తూ వస్తున్నారు.

గవర్నమెంటు స్కూళ్ల పిల్లలను ప్రైవేటు బాట పట్టించడానికి మీరు, మీ కుమారుడు కుట్రను అమలు చేస్తున్నారు. మీ పార్టీ నాయకులకు చెందిన ప్రైవేటు స్కూళ్లు బాగుండాలి? గవర్నమెంటు స్కూళ్లు నిర్వీర్యం అయిపోవాలి? మీ ఉద్దేశం అదేగా? తమ పిల్లలకు మంచి చదువులు అందించడం కోసం తల్లిదండ్రులు వారి సొంతజేబు నుంచి ఎందుకు ఖర్చు చేయాలి? అలాంటప్పుడు ఇక ప్రభుత్వాలు ఎందుకు? గవర్నమెంటు స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియంను వ్యతిరేకిస్తూ



ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరు, ఈ "ఈనాడు" కోర్టులకువెళ్లి అడ్డుకున్న తీరును ఇప్పటికీ ప్రజల మరిచిపోలేరు.

మన గవర్నమెంటు స్కూలు పిల్లలు, అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు దేంట్లోనూ తక్కువకాదు చంద్రబాబుగారూ? వీళ్లంతా తెలివైన వారు. పైగా ప్రభుత్వ టీచర్లు లక్షలమంది పోటీపడే పరీక్షల్లో ఉత్తీర్ణులై, చక్కటి శిక్షణకూడా పొందిన వారు. ప్రైవేటు స్కూళ్లలో ఉన్నవారికంటే గొప్పచదువులు చదివినవారు, గొప్పగా చదువులు చెప్పగలిగినవారు. అలాంటి వారిని తక్కువగా చూసే మీ మనస్తత్వాన్ని ముందు మార్చుకోండి. పిల్లలకు కావాల్సింది వారిలో ఆత్మవిశ్వాసం నింపడం, సరైన శిక్షణ, పటిష్ట బోధన. టీచర్లకు అందించాల్సింది ప్రేరణ, ప్రోత్సాహం, ఓరియంటేషన్. గడచిన ఐదేళ్లలో ఈ దిశగా వారు ఎంతో ప్రయాణంచేశారు. మళ్లీ ఇప్పుడు వారిని నిరుత్సాహపరిచి, ఉద్దేశపూర్వకంగా ఎందుకు దెబ్బతీస్తున్నారు చంద్రబాబుగారూ?

చంద్రబాబుగారూ.. పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించే ఆయుధం చదువు మాత్రమే. వెంటనే ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యంచేసే తప్పుడు పనులు మానుకోండి. మేం తీసుకొచ్చిన సంస్కరణలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లండి. గవర్నమెంటు స్కూళ్ల పిల్లలు ప్రపంచ స్థాయి చదువులను చదువుకునే అవకాశాలను దెబ్బతీయకండి. లేదంటే మీరు పేద ప్రజల వ్యతిరేకులుగా, చరిత్రహీనులుగా మిగిలిపోతారు.

## రాజీవ్ గాంధీ విగ్రహం

# సెక్రటేరియట్ ముందు ఎలా పెడతారు?

(మొదటిపేజీ తరువాయి..)

చేసుకోవడానికి తెలంగాణ ఆత్మను తాకట్టు పెట్టాడు రేవంత్ రెడ్డి.తెలంగాణ ఆత్మను గౌరవించే కేసీఆర్ ఆనాడే జూన్,జులై 2023 లోనే ఈ స్థలంలో తెలంగాణ తల్లిని నిలబెట్టాలని ప్లాన్ చేసాడు.ప్రాంతమంతా చదును చేసి..చుట్టూతా రోడ్లను వెడల్పు చేసి...ఈ స్థలానికి బేస్మెంట్ కూడా కట్టారు.

తెలంగాణ తల్లి విగ్రహంతో పాటుగా ఒక ప్లాజాను ఏర్పాటు చేయాలని కేసీఆర్

భావించారు. పోలీస్ స్టేషన్,ఫుడ్ కోర్ట్స్,బస్ స్టాప్ కట్టాలని కేసీఆర్ అనుకున్నారు.

ఏం సందర్భం ఉందని రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మను తాకట్టు పెట్టి ఇక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతున్నాడు? అమరజ్యోతి సందర్శనకు ప్రజల అనుమతి ఇవ్వాలి.

ప్రపంచంలో ఇలాంటి నిర్మాణాలు మూడే ఉన్నాయి.ఒకటి చికాగో బీన్, రెండు దుబాయ్ మ్యూజియం మూడు అమరవీరుల జ్యోతి. కేసీఆర్ ఆనవాళ్లను చేరిపివేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు కేసీఆర్ కట్టిన సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ రూమ్ లో మాత్రం రేవంత్ రెడ్డి కూర్చుంటున్నారు.రేవంత్ రెడ్డి బేషజాలకు పోకుండా ఒకసారి అమరులవీరుల జ్యోతిని సందర్శించండి.ఆ ప్రాంగణం లోపలికి వెళితే మీ మనసు మారుతుంది.

ప్రారంభించి సంవత్సరం దాటిపోయింది.ఇప్పటికి రేవంత్ రెడ్డి దీన్ని వాడుకం లోకి తీసుకు రాలేదు. 125 అడుగుల డా.బి.ఆర్ .అంబేద్కర్ విగ్రహం సందర్శనకు ప్రజలకు అనుమతి ఇవ్వాలి. అంబేద్కర్ జయంతి రోజున మీరు అక్కడికెళ్లి నివాళులు అర్పించలే దు. ప్రభుత్వం ఏర్పాట్లు చేయలేదు, చివరకు కనీసం పూలదండ కూడా ఏర్పాటు చేయలేదు.ప్రజలను అనుమతించలేదు. మీ పోలీస్ పటేల్ అహంకారానికి నిదర్శనమా ?రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరుగుతారు..రేవంత్ రెడ్డేమో రాజ్యాంగం రాసిన అంబేద్కర్ గారిని అవమానిస్తారు.